స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 132 | బుధవారం, సెప్టెంబర్ 30, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 132 | WEDNESDAY, SEPTEMBER 30, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## ఈవీఎంలు, ఓటర్ల జాబితాలపై రాహుల్ ఆరోపణలు

- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగించాలని పిలుపు

2 లో..

## తుమ్మిడిహెట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

- పీఆర్ఎల్ఐఎస్, సీతారామ ప్రాజెక్టులకు అనుమతివ్వండి
- పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయండి
- కృష్ణా జలాల వినియోగంపై టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలి
- మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించాం
- జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి వినతి
- మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం

న్యూఢిల్లీ: తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో వారు చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ 0152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ మిగతా 2లో..



## ఎన్నికలలో 'మ్యాచ్ ఫిక్సింగ్'

- ఈవీఎంలు, ఓటర్ల జాబితాల్లో అవకతవకలు
- ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలి
- దేశంలో 13.30 కోట్ల ఓట్లను పునరుద్ధరించాలి
- సిఈసి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలి
- వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటం చేస్తాం
- సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం
- ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో సీడబ్ల్యూసీ సమావేశం
- హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ: ఎన్నికల ప్రక్రియలో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. మంగళవారం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో మిగతా 2లో..



తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు..

## కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు

అభ్యర్థుల ఎంపికకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య): తెలంగాణ శాసనమండలికి త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభ్యర్థుల ఎంపికకు ఆమోదం తెలిపినట్లుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) వెల్లడించింది. మహబూబ్ నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా సామ రామ్మోహన్ రెడ్డిని ఎంపిక చేశారు. ఇక నల్గొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి అవకాశం కల్పిస్తూ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు.



## పల్లెల అభివృద్ధే ప్రగతికి పునాది

- వైసీపీ ఐదేళ్ల కంటే.. ఈ రెండేళ్లలోనే పదింతల రోడ్ల నిర్మాణం
- 'పల్లె పండుగ 1.0, 2.0తో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులు
- '100 రెట్లు ఎక్కువగా మినీ గోకులాలు
- 'సొంతంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకునే స్థాయికి పంచాయతీలను తీసుకొచ్చాం
- 'ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 6,500 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం
- 'అడవి తల్లిబాటలో 1,500 కి.మీ.కు పైగా రహదారుల నిర్మాణం
- 'గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ 3.0
- 'పల్లె పండుగ 3.0లో 6 వేల కి.మీ.సీసీ రోడ్లు, 9,500 కి.మీ.బీటీ రోడ్లు
- '22,500 మినీ గోకులాలు.. 50వేల ఎకరాల్లో పండ్ల తోటలు

ఉదయగిరి, (వార్త వేదిక సూర్య): ఉదయగిరి వేదికగా రూ.11,085 కోట్ల పల్లెపండుగ 3.0కు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పనులు ప్రారంభించారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. 'పల్లెల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేలా, ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మిగతా 2లో..

## ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఆరోపణలు నిరాధారం

- రాజ్యాంగబద్ధ సంస్థలపై దాడులు చేయడం సరికాదని వ్యాఖ్య
- వాస్తవాలను ప్రజల ముందుంచామని వెల్లడి
- విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి వ్యాఖ్యలు

2 లో..





## క్రీడలు, కళలపై ఉద్యోగులు ఆసక్తి పెంచుకోవాలి

- పని ఒత్తిడితో ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తుంటారు
- ప్రాచీన సంస్కృతిని మనందరం కాపాడుకోవాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదారాబాద్, (వార్త వేదిక సూర్య): ఉద్యోగులు విధులను సమర్థంగా నిర్వర్తించడంతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సచివాలయ సాంస్కృతిక ఉత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్పెషల్ సీఎస్ మహేష్ దత్ హెక్కా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులు నిత్యం ఎంతో బిజీగా, మిగతా 2లో..

## ఈ ఖరీఫ్‌లో తెలంగాణలో పప్పుధాన్యాల సాగు వృద్ధి

- 36%తో దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ
- రాష్ట్ర అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి
- రైతులకు రియల్‌టైమ్‌లో నేల ఆరోగ్య సమాచారం
- శాటిలైట్ ఆధారిత సాయిల్ హెల్త్ టెక్నాలజీ రావాలి
- క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించాలి
- గతంలో ఉన్న 44 శాతానికి పునరుద్ధరించాలి
- రబీ సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పామాయిల్ ధరలపై ప్రత్యేక కమిటీ వేస్తాం
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ హామీ
- శివరాజ్ సింగ్ చౌహన్ తో మంత్రి తుమ్మల భేటీ

న్యూఢిల్లీ: పంటల వైవిధ్యీకరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో ఈ ఖరీఫ్‌లో పప్పుధాన్యాల సాగు గత ఖరీఫ్‌తో పోలిస్తే 36 శాతం పెరిగి, దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జాతీయ రబీ సదస్సులో తెలంగాణ వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ప్రగతిని వివరించడంతో పాటు, రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో ప్రభావం, వర్షపాతంలో మార్పులు, దీర్ఘకాలిక పొడి మిగతా 2లో..





## మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

చౌటుప్పల్, సెప్టెంబర్ 29 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శంకుస్థాపన చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని 9వ వార్డు,అంజనా సాయి మేడోస్ కాలనీలో మిగతా 2లో..

## సీఐఎస్ఎఫ్ శిబిరంలో కాల్పుల కలకలం

- నలుగురు జవాన్లు మృతి
- సహచరులపై విచక్షణారహితంగా కాల్పులు
- ఘటనపై ఉన్నతస్థాయి విచారణ

కరువా: జమ్మూకశ్మీర్‌లోని కరువా జిల్లాలో ఉన్న సీఐఎస్ఎఫ్ శిబిరంలో మంగళవారం విషాద ఘటన చోటు చేసుకుంది. విధుల్లో ఉన్న ఓ సీఐఎస్ఎఫ్ జవాన్ తన సహచరులపై కాల్పులకు పాల్పడడంతో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన భద్రతా వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. బసోలి ప్రాంతంలోని శిబిరంలో జరిగిన ఈ సంఘటనపై అధికారులు అత్యంత ప్రాధాన్యంతో దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం ప్రకారం శిబిరంలో విధులు నిర్వహిస్తున్న జవాన్ల మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం తీవ్ర ఆవేశానికి గురైన ఓ జవాన్ తన వద్ద ఉన్న ఆయుధంతో సహచరులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ కాల్పుల్లో నలుగురు సిబ్బంది అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు




వెల్లడించారు. కాల్పుల శబ్దం వినిపించగానే శిబిరంలోని ఇతర సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నిందిత జవాన్‌ను నిరాయుధుడిని చేసి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరింత నష్టం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఘటన సమాచారం అందుకున్న సీనియర్ పోలీసు అధికారులు, సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు శిబిరానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.



## పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం

- రెడ్ హిల్స్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- ఏడాదిలోపే లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందిస్తామని హామీ
- పేదల కోసం విలువైన ప్రభుత్వ భూముల్లోనే గృహ నిర్మాణం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత మిగతా 2లో..

## మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా 14వ వార్డు రాజేంద్రనగర్లో రూ.15కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజి నిర్మాణాలకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్, వైస్ చైర్మన్ పర్నే శివారెడ్డి, మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు, కళలపై ఉద్యోగులు ఆసక్తి పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పని ఒత్తిడితో విధులు నిర్వర్తిస్తుంటారని తెలిపారు. ఉద్యోగి పని సామర్థ్యంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం మనసుకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని మంత్రి అన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందిలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉద్యోగులు కేవలం ఫైళ్లు, విధులు, బాధ్యతలకే పరిమితం కాకుండా తమలోని సృజనాత్మకతను కూడా వెలికితీయాలని సూచించారు. గెలుపు, ఓటమి కంటే కార్యక్రమాల్లో పాల్గొనడం, తమ ప్రతిభను ప్రదర్శించడం, సహోద్యోగులతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం ముఖ్యమని చెప్పారు. ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు తరచుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని జూపల్లి సూచించారు. ఉద్యోగులు బాగా పనిచేస్తే దాని ప్రభావం ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందే సేవలపై ఉంటుందన్నారు. విధులతో పాటు ఆటలు, క్రీడలు, పాటలపై ఆసక్తి పెంచుకోవడం వల్ల ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు. భారతదేశానికి ఎంతో ప్రాచీనమైన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు ఉన్నాయని మంత్రి తెలిపారు. విదేశాల్లో స్థిరపడిన భారతీయులు సైతం తమ పిల్లలకు భారతీయ కళలు, సంస్కృతిని నేర్పిస్తున్నారని గుర్తుచేశారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే మన పూర్వీకులు అందించిన కళలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. 2011లో ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర చేపట్టిన సమయంలో ఆటపాటలే తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులు చేపట్టే సాంస్కృతిక కార్యక్రమాలకు సాంస్కృతిక శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు రాధాకృష్ణ, తెలంగాణ సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జే. ప్రేమ్, ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, కల్చరల్ సెక్రటరీ యామిని కనకతార పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగానే ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాంపల్లి నియోజకవర్గ పరిధిలోని రెడ్ హిల్స్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. పేదవాడు జీవితంలో ఒక్కసారైనా సొంత ఇంటిలో నివసించాలనే ఆకాంక్షను నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. నగర ప్రాంతాల్లో ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల భూములను గుర్తించి వాటిని గృహ నిర్మాణ శాఖకు బదిలీ చేస్తున్నామని తెలిపారు. ఈ భూముల్లో బహుళ అంతస్తుల నివాస సముదాయాలను నిర్మించి పేద కుటుంబాలకు అందించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం కంటే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పారదర్శక ఎంపిక ప్రక్రియలో 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు మంత్రి వెల్లడించారు. మొదటి విడతలో అవకాశం రాని వారికి తదుపరి విడతల్లో ఇళ్లు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. నగరంలోని పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి అవసరమైన భూములను గుర్తించామని, అనేక ప్రాంతాల్లో నిర్మాణ పనులకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. త్వరలోనే మరిన్ని ప్రాంతాల్లో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

# తుమ్మిడిహెట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని తెలిపారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, విద్యుత్ వ్యయం తగ్గుతుందని వివరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎలఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎలఐఎస్), సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు (ఎసఎసఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోం దని సీఎం తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సం బంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెం డింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళి క, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమ తులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆరఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాలను ఏర్పాటు త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో 'మ్యాచ్ ఫిక్సింగ్'

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు కీలక తీర్మానాన్ని ఆమోదించారు. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియను ప్రధాని, ఎన్నికల సంఘం మధ్య జరుగుతున్న 'మ్యాచ్ ఫిక్సింగ'గా కాంగ్రెస్ అభివర్ణించింది. ప్రధాని, హోంమంత్రి తరఫున ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించింది. సీఈసీని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిలిపివేయాలని తీర్మానంలో పేర్కొంది. జాబితా నుంచి అన్యాయంగా తొలగించిన 13.30 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో దాదాపు 25 నిమిషాల పాటు ప్రసంగించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కేవలం ప్రతిపక్షం మాత్రమే కాదని, అది ఒక 'ప్రతిఘటన' పార్టీ అని స్పష్టం చేశారు. ఓటు హక్కు పునరుద్ధరణ కోసం తాము చేసే పోరాటం స్వాతంత్ర్య సంగ్రామంతో సమానమని తీర్మానంలో ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని తిరిగి పొందే వరకు పార్లమెంటు, న్యాయస్థానాలు, వీధుల్లో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో రెండు రకాల 'మ్యాచ్ ఫిక్సింగ' జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. ఒకటి ఈవీఎంలకు సంబంధించినదైతే, రెండోది ఓటర్ల జాబితాల్లో ఉద్దేశపూర్వకంగా మార్పులు చేయడమని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికలు పూర్తిగా ఫిక్స్, రిగ్డ్ అయ్యాయని కూడా ఆయన ఆరోపణలు చేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ ఓట్ చోరీ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తోంది. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని పార్టీ ఆరోపిస్తూ వస్తోంది. మొదట్లో ఆ అంశాలపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేసినా, ఇప్పుడు మీడియా, సంపాదకీయాల్లో కూడా ఎన్నికల ప్రక్రియపై చర్చ జరుగుతోందని రాహుల్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల గొంతును పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ భావిస్తోందని రాహుల్ గాంధీ సమావేశంలో చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని నమ్మే పార్టీలు ప్రతిఘటన మార్గంలో ముందుకు సాగాల్సిందేనని ఆయన అన్నారు. 1930లో లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాన్ని కూడా రాహుల్ గుర్తుచేశారు. అప్పట్లో పూర్ణ స్వరాజ్యం కోసం కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ప్రస్తుతం కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు వివరించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు వస్తున్న సర్ కూడా కాంగ్రెస్ ప్రధానంగా ప్రస్తావిస్తున్న అంశాల్లో ఒకటి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా కోట్లాది పేర్లు ముసాయిదా జాబితాల నుంచి తొలగించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, సర్ ప్రక్రియపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు నమోదు చేసినట్లు వెల్లడైంది. ఈ అభ్యంతరాలు ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులు, ఫారం-6, ఓటర్ల డేటా నిర్వహణ వంటి అంశాలకు సంబంధించినవిగా ఆ నివేదిక పేర్కొంది. అయితే ఆ అంశంపై ఎన్నికల సంఘం మరో వివరణ ఇచ్చింది.

సర్ తో పాటు ఇతర నిర్ణ యాలన్నీ ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఆమోదం తోనే జరిగాయని ఈసీ వర్గాలు స్పష్టం చేశాయి. కమిషనర్ల మధ్య అభిప్రాయాలు, ప్రశ్నలు ఉండటం సాధారణ ప్రక్రియలో భాగమేనని పేర్కొంది. సమావే శంలో కాంగ్రెస్ పలు డిమాండ్లను ముందుకు తెచ్చిం ది. చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. అంతే కాదు, ఇప్పటి వరకు తొలగించినట్లు ఆరోపిస్తున్న 13 కోట్లకు పైగా ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని కోరింది. ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్?కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా అంశాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు స్పష్టమవుతోంది. రాబోయే రోజుల్లో ఆ అంశంపై పార్లమెంట్‌తో పాటు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు పార్టీ సిద్ధమవుతోంది.

ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా హాజరైయ్యారు. కాగా సమావేశానికి ముందు, ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయ ప్రాంగణంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌లతో కొద్దిసేపు ముచ్చటించారు. సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు వారు నిలుచుని ముచ్చటించుకుంటున్నట్లుగా ఉన్న ఫొటోను తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచు కున్నారు. ఈ సంభాషణలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, శివకుమార్‌తో పాటు కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. కాగా, సీడబ్ల్యూసీ సమావేశంలో పలు జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై చర్చించినట్లు రేవంత్‌రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తుకు సంబంధించిన సామాజిక, ఆర్థిక వ్యూహాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. అదే సమయంలో, భారతీయ జనతా పా ర్టీ (బీజేపీ), ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల ప్రక్రి య సమగ్రతను దెబ్బతీస్తున్నాయన్న ఆరోపణలపై నా ఈ భేటీలో చర్చ జరిగినట్లు ఆయన వెల్లడిం చారు.

# పల్లెల అభివృద్ధే ప్రగతికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

రహదారులు, తాగు నీరు, వ్యవసాయం, ఉపాధి, పరిశుభ్రత, మౌలిక వసతులతోపాటు పర్యాటక రంగానికీ ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చే లక్ష్యంతో 'పల్లె పండుగ 3.0'కు శ్రీకారం చుట్టామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పల్లె బలపడితేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందనే సంకల్పంతో ప్రతి పల్లెను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరిలో పల్లెపండుగ 3.0 కార్యక్రమం ద్వారా 11,085 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు తో కలసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ రెండున్నరేళ్లలో పల్లెపండుగ, జలజీవన్ మిషన్ ' అమరజీవి జలధార, 15వ ఆర్థిక సంఘం నిధుల సద్వినియోగం, 10 వేలకుపైగా పదోన్నతులు, డి.డి.ఒ. కార్యాలయాల ఏర్పాటు.. ఇలా ఎన్నో సంస్కరణలతో ఒకవైపు గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూనే, మరోవైపు వ్యవస్థను బలోపేతం చేశాం. ఒకప్పుడు పంచాయతీలు బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని పరిస్థితి నుంచి, ఇప్పుడు తమ గ్రామానికి అవసరమైన పనులను తామే నిర్ణయించుకుని, తమ గ్రామ అభివృద్ధికి తామే ప్రణాళికలు రూపొందించుకునే స్థాయికి పంచాయతీ రాజ్ వ్యవస్థను తీసుకొచ్చాం.

### ఐదేళ్ల కంటే రెండేళ్లలోనే పదింతల రోడ్ల నిర్మాణం

గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కి.వి. సీసీ రోడ్లు నిర్మిస్తే, కూటమి ప్రభుత్వం ద్వారా కేవలం రెండేళ్లలోనే దానికి 10 రెట్లు ఎక్కువగా, దాదాపు 9,000 కి.వి. సీసీ రోడ్లను పూర్తి చేశాం. గతంలో 304 మినీ గోకులాలు మాత్రమే నిర్మిస్తే, మనం దాదాపు 100 రెట్లు ఎక్కువగా, 30 వేలకు పైగా మినీ గోకులాలను నిర్మించాం. అలాగే, పల్లెపండుగ ద్వారా 13,326 గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాం. ఇందులో భాగంగా 1 లక్ష 15 వేల పంట కుంటలను నిర్మించడంతో పాటు, 2 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలను అభివృద్ధి చేశాం. మరోవైపు, 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. మన కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ఇతర కాలనీల్లో 6,500 కిలోమీటర్ల సీసీ రోడ్లను ఇప్పటికే పూర్తి చేసింది. గిరిజన గ్రామాలకు రహదారి అనుసంధానాన్ని మరింత మెరుగుపరచేందుకు అడవితల్లిబాట కార్యక్రమం కింద రూ.2,180 కోట్ల వ్యయంతో సుమారు 2,437 కిలోమీటర్ల రహదారులను నిర్మించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఇందులో ఇప్పటికే 1500 కిలోమీటర్లకు పైగా అనుసంధాన రహదారులను నిర్మించాం. అలాగే, ఇప్పటివరకు రోడ్డు అనుసంధానం లేని బంజారా, యానాది, ఎరుకుల గిరిజన ఆవాసాలు ఉన్న ప్రాంతాల్లో, పల్లెపండుగ ద్వారా 167 ఆవాసాలకు 111.4 కి.వి. మేర రహదారి సౌకర్యం కల్పించాం.

### పల్లెపండుగ 3.0తో గ్రామీణ ప్రగతికి కొత్త ఊపు

ఈ రోజు ఇక్కడ మనం రాష్ట్ర చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయకత్వంలో, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ అభివృద్ధిని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లబోతున్నాం. రూ.50 వేల కోట్లతో పల్లెపండుగ, జల జీవన్ మిషన్ 'అమరజీవి జలధార వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయబోతున్నాం. ఇందులో రూ.30 వేల కోట్లతో అక్టోబర్ 5న గౌరవ ముఖ్యమంత్రి వర్యులుతో కలిసి జల జీవన్ మిషన్ ' అమరజీవి జలధార కార్యక్రమం ద్వారా మల్టీ విలేజ్ స్కీమ్, సింగిల్ విలేజ్ స్కీమ్ పనులకు శంకుస్థాపనలు చేయబోతున్నాం. అలాగే రూ.9 వేల కోట్లతో పల్లెపండుగ 1.0, 2.0 కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసి, ఈ రోజు రూ.11,085 కోట్లతో ప్రతిష్టాత్మకంగా పల్లెపండుగ 3.0ను ప్రారంభిస్తున్నాం. ఇందులో భాగంగా 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, మరో 22,500 మినీ గోకులాలు, 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలను అభివృద్ధి చేయబోతున్నాం. అలాగే, 1,000 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు, బస్ షెల్టర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, రచ్చబండలు తదితర అభివృద్ధి పనులను చేపట్టబోతున్నాం. ఎన్నో ఏళ్లుగా రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించేందుకు డొంక రోడ్ల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ముందుగా పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రతి నియోజకవర్గంలో ఒక డొంక రోడ్డును అభివృద్ధి చేయబోతున్నాం. ఆ తర్వాత 161 గ్రామీణ నియోజకవర్గాల్లో డొంక రోడ్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, రైతులు తమ పంటలను సులభంగా మార్కెట్‌కు తీసుకెళ్లేలా రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచబోతున్నాం. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే దాదాపు రూ.520 కోట్లతో పల్లెపండుగ పనులు చేపట్టాం. ఇంకా మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టబోతున్నాం. మన ఉదయగిరిలోనే పల్లెపండుగ ద్వారా రూ.121 కోట్లతో 115 కి.వి. మేర సీసీ, బీటీ రోడ్లు, 1,200కు పైగా నీటి కుంటలు, 348 గోకులాలు, 190కి పైగా నీటి తొట్లు, సుమారు 900 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు వంటి అభివృద్ధి పనులను పూర్తి చేశాం. ఉదయగిరి నియోజకవర్గంలోని ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా, గతంలో నిలిచిపోయిన సుజల స్రవంతి పథకం ద్వారా రూ.52 కోట్లతో, దుత్తలూరు, జలదంకి, కలిగిరి, కొండాపురం, సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, వింజమరు మండలాల్లో 381 పనులు చేపట్టబోతున్నాం. ఉదయగిరి కోటకు చేరుకునే మార్గంలో సుమారు 4 కి.వి. రహదారిని రూ.2.5 కోట్లతో మంజూరు చేస్తున్నాం.

## ఈవీఎంలు, ఓటర్ల జాబితాలపై రాహుల్ ఆరోపణలు

న్యూఢిల్లీ: దేశంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఈవీఎంలు, ఓటర్ల జాబితాల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటం కొనసాగించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో రెండు రకాల 'మ్యాచ్‌ఫిక్సింగ్' జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒకటి ఈవీఎంలకు సంబంధించినదైతే, మరొకటి ఓటర్ల జాబితాల్లో ఉద్దేశపూర్వక మార్పుల రూపంలో జరుగుతోందని పేర్కొన్నారు. గత ఎన్నికల ప్రక్రియపై తమ పార్టీ పలుమార్లు సందేహాలు వ్యక్తం చేసిందని, ఎన్నికల పారదర్శకతపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల స్వరానికి తగిన ప్రాధాన్యం లభించడం లేదని కాంగ్రెస్ భావిస్తోందని రాహుల్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని కాపాడడం అత్యంత అవసరమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కాంగ్రెస్ పోషించిన పాత్రను గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం మరోసారి సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కూడా కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ముసాయిదా జాబితాల నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించబడ్డాయని పార్టీ ఆరోపిస్తోంది. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, దరఖాస్తుల పరిశీలన వంటి అంశాల్లో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఈ ఖరీఫ్‌లో తెలంగాణలో పప్పుధాన్యాల సాగు వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే పప్పుధాన్యాల సాగు గణనీయంగా పెరిగి, గత ఏడాదితో పోలిస్తే 36 శాతం వృద్ధితో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. తెలంగాణలో కూరగాయల సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 8,800 ఎకరాల లక్ష్యాన్ని లక్ష ఎకరాలకు పెంచేందుకు కేంద్రం అనుమతితో పాటు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పెరుగుతున్న కూరగాయల డిమాండ్‌ను తీర్చడంతో పాటు పంటల వైవిధ్యీకరణకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులు, మారుతున్న వర్షపాత సరళి, దీర్ఘకాలిక పొడి పరిస్థితుల కారణంగా తెలంగాణలోని అనేక మండలాలు లోటు, తీవ్ర లోటు వర్షపాతాన్ని ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు. ఆయా మండలాలకు సూక్ష్మ సాగునీరు, రక్షిత సాగునీరు, నీటి సంరక్షణ నిర్మాణాల కోసం ప్రత్యేక కేంద్ర సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనే ప్రత్యేక చర్యగా మొక్కజొన్న, జొన్నను ధరల మద్దతు పథకం (PSS) పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నీటి ఒత్తిడిని తట్టుకునే జొన్న కరువు ప్రభావిత ప్రాంతాలకు అనుకూలమైన పంట కావడంతో కనీసం జొన్ననైనా పీఎసఎస్‌లో చేర్చాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ తెలంగాణలో అదనంగా దాదాపు 1.10 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు విస్తరించిందని, సుమారు 72 వేల మంది కొత్త రైతులు ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ దీర్ఘకాలిక పంట కావడంతో రైతులు సులభంగా మరో పంటకు మారే అవకాశం ఉండదని, అందువల్ల రైతులకు స్థిరమైన, గిట్టుబాటు ధరలు కల్పించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని గతంలో ఉన్న 44 శాతానికి పునరుద్ధరించాలని మంత్రి శ్రీ తుమ్మల కేంద్రాన్ని కోరారు. దేశీయంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్న సమయంలో దిగుమతి విధానాలు కూడా దేశీయ రైతులకు అనుకూలంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహన్, ఆయిల్‌పామ్ ధరలపై ప్రత్యేక కమిటీని నియమించి రైతుల సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి శ్రీ తుమ్మల తెలిపారు. సాంప్రదాయ మట్టి పరీక్షల ద్వారా ప్రతి రైతుకు సకాలంలో నేల ఆరోగ్య సమాచారం అందించడం సాధ్యం కావడం లేదని మంత్రి తెలిపారు. రైతులకు రియల్‌టైమ్‌లో నేల ఆరోగ్య వివరాలను అందించేందుకు శాటిలైట్ ఆధారిత సాయిల్ హెల్త్ టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల సబ్సిడీ విధానాన్ని కూడా ఎప్పటికప్పుడు సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 33 జిల్లాలు ఉండగా ప్రస్తుతం 16 కృషి విజ్ఞాన కేంద్రాలు మాత్రమే ఉన్నాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ విద్య, పరిశోధన ద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వేగంగా రైతులకు చేరేందుకు వ్యవసాయ విస్తరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణకు అదనంగా 16 కృషి విజ్ఞాన కేంద్రాలను ఐసీఏఆర్ ద్వారా మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు. కొడంగల్‌లో అగ్రి బిజినెస్ పార్క్, సెమీ-అరిడ్ హార్టికల్చర్ క్రాప్స్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని మంత్రి కోరారు. తెలంగాణలోని ప్రత్యేక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సెమీ-అరిడ్ హార్టికల్చర్‌కు ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తెలంగాణలో విత్తన రంగానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రైతు ప్రయోజనాలను కాపాడేలా కొత్త సీడ్ బిల్లును త్వరగా తీసుకురావాలని మంత్రి కోరారు. పంట నష్టాల సందర్భంలో రైతులకు పరిహారం అందించే తగిన నిబంధనలతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చర్యలు తీసుకునేలా బిల్లులో నిబంధనలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిని పెంచే జాతీయ కార్యక్రమాల నేపథ్యంలో రైతు ప్రయోజనాలకు అనుగుణమైన విత్తన చట్టం అవసరమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఈ కీలక ప్రతిపాదనలు రాష్ట్రంలో వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయాన్ని బలోపేతం చేయడంతో పాటు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ విస్తరణ సేవలు, రైతుల ఆదాయ భద్రతను మరింత బలోపేతం చేస్తాయని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అవసరమైన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఆరోపణలు నిరాధారం

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):

ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. ప్రజల మద్దతు పొందడంలో విఫలమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, భారత ఎన్నికల వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భారతదేశం అనుసరిస్తున్న విధానాలను అనేక దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. ఇలాంటి సమయంలో ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అపోహలు వ్యాప్తి చేస్తున్నారని రామచందర్ రావు ఆరోపించారు. దీనికి సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందుంచామని, తప్పుడు ప్రచారాలను ఖండించామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిబంధనల అమలుకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా రాజకీయ ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడం అన్ని రాజకీయ పార్టీల బాధ్యత అని అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉంటే చట్టబద్ధ మార్గాల్లో ప్రస్తావించాలని సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాల కంటే వాస్తవాల ఆధారంగా రాజకీయ చర్చలు జరగాలని రామచందర్ రావు అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం నిలబెట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రంగారెడ్డి



## 7 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు భూమి కేటాయింపునకు ఎమ్మెల్యే హామీ

### - రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇస్తామని టీ. ప్రకాశ్ గౌడ్ వెల్లడి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏడు శాశ్వత ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరుతూ మైలార్దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన పల్లె దవాఖాన వైద్యాధికారుల ప్రతినిధి బృందం ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. బుద్వేల్, ఇందిరానగర్, హసన్‌నగర్, ఎంఎం పహాడీ, అత్తాపూర్, రాజేంద్రనగర్, మైలార్దేవ్‌పల్లి ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణానికి నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని వైద్యాధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు సమగ్ర ప్రాథమిక వైద్య సేవలను అందించేందుకు ఈ కేంద్రాలు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు.

వినతిపై ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన ప్రభుత్వ భూమిని గుర్తించి కేటాయించేలా రెవెన్యూ అధికారులకు వెంటనే ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్వీ నాయకులు యాదగిరి భాస్కర్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**



మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో, నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్వీ కట్టెదాన్ డివిజన్ నాయకులు యాదగిరి భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా ప్రస్తుత ఎన్నికల నిబంధనల ప్రకారం నూతనంగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. ?పట్టభద్రులు తమ విద్యా అర్హత ధ్రువపత్రాలతో సిద్ధమై, ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, ఈ నమోదు ప్రక్రియపై అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చొరవ చూపాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా మారి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని యాదగిరి భాస్కర్ ఆకాంక్షించారు.

## మార్కండేయ నగర్‌లో ఆలయం సమీపంలో చెత్త కుప్పలు -- వెంటనే చర్యలు తీసుకోవాలి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**





మార్కండేయ నగర్‌లోని ఆలయం సమీపంలో రోడ్డుపక్కన పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయి స్థానిక ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రక్షణ సేన నాయకులు లాలిప్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.?చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపించి, దోమల బెడద పెరిగి పరిసర ప్రాంతాల్లో తీవ్ర అపరిశుభ్ర వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉండాల్సిన ఆలయం సమీపంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం వల్ల ప్రజల ఆరోగ్యాలు కూడా క్షీణించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ?ఈ సమస్యపై జిహెచ్ఎంసి శానిటేషన్ అధికారులు వెంటనే స్పందించి, పేరుకు పోయిన చెత్తను పూర్తిగా తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరచాలని లాలిప్ యాదవ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చెత్త సేకరణ చేపట్టాలని సూచించారు. ?అలాగే అక్కడ మళ్లీ చెత్త వేయకుండా అధికారులు తగిన ముందస్తు జాగ్రత్తలు, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.

## ఆదర్శ కాలనీలో చెత్త కుప్పలు.. కరెంటు సిబ్బందికి ఇక్కట్లు

### - ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే చెత్త.. మేకలకు ప్రమాదం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**



ఆదర్శ కాలనీలో 60 ఫీట్ల రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. చెత్తను రోడ్డు పక్కన వేయడంతో స్థానికులతో పాటు విద్యుత్ సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ మరమ్మతులు చేపట్టే సమయంలో చెత్త కుప్పల మధ్య నుంచి వెళ్లాల్సి వస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదే విధంగా చెత్త కుప్పల వద్దకు మేకలు మేత కోసం రావడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను రోడ్డు పక్కన వేయకుండా జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటోల్లోనే అందించాలని కోరుతున్నారు.అధికారులు ప్రత్యేక చొరవ చూపి ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, ఇకపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు గర్వకారణం

### - జాతీయ స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారిణి భావన -- స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**
మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారిణి భావన జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మకమైన స్టార్ ఆఫ్ ఇండియా ప్రత్యేక అవార్డును సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తిలో సెప్టెంబర్ 24 నుంచి 28 వరకు జరిగిన 72వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర మహిళల జట్టు తరఫున భావన పాల్గొన్నారు. రాధిక, అంజలి, ధనలక్ష్మి, దేవికలతో కలిసి తెలంగాణ జట్టు పలు కీలక విజయాలు సాధించింది.కేరళ జట్టుపై 35--32, 36--34 పాయింట్లతో, ఛత్తీస్‌గఢ్‌పై 35--22, 35--29 పాయింట్లతో తెలంగాణ జట్టు విజయం సాధించింది. మహారాష్ట్రతో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 35--24, 30--35, 35--33 పాయింట్లతో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌లో కర్ణాటకతో జరిగిన పోటీలో తెలంగాణ జట్టు పరాజయం పాలైంది.

టోర్నీలో ఆరంభం నుంచి భావన అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంతో స్టార్ ఆఫ్ ఇండియా ప్రత్యేక అవార్డుకు ఎంపికయ్యారు.

తెలంగాణ రాష్ట్ర మహిళల జట్టు మొత్తం పోటీల్లో నాలుగో స్థానం సాధించడం కూడా గర్వకారణంగా నిలిచింది. భావన సాధించిన ఘనతపై మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ నవీన్ కుమార్, సలహాదారు అందె లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సభ్యులు హరినాథ్ రెడ్డి, సాయిరామ్, వినయ్, శాస్త్రి, రాంరెడ్డి, టి. శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

భావనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణిలకు విలువైన మద్దతు, ప్రోత్సాహం, గుర్తింపు అందిస్తున్న తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో కోట పవన్ కుమార్ జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**
కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ నవయువ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు కోట పవన్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో పవన్ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ ఆయనకు పొన్నాడ కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో




డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనంజయ, టీ. ప్రేమ్ గౌడ్, యంజాల మహేష్, రాజ్ అనిల్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, మార్కండేయ నగర్ నవయువ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియ జేశారు.

## అంగన్వాడి సెంటర్‌లో ఘన సన్మానం



**మంథని, సెప్టెంబర్ -29 ( వార్త వేదిక సూర్య )**
భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమానికి దేశవ్యాప్తంగా నెల రోజులుగా సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 17వరకు జరుగుతున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అట పాటలతో పాటు విద్యబుద్దులు నేర్పిస్తూ పిల్లల్లో పెరుగుదలను మానిటరింగ్ చేస్తూ బలమైన పౌష్టికాహారం అందిస్తు మహిళలకు గర్భిణీ స్త్రీలకు సలహాలు సూచనలు మరియు తోటి ఏఎన్ఎం లతో కలిసి ఇమ్యునైజేషన్ డ్రైవ్ నిర్వహిస్తూ అటు ప్రజల కుటుంబాలకు ఇటు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్స్ , అంగన్వాడీ ఆయమ్మలను

ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో బోయిన్ పేట 6 వ వార్డ్ లోని అంగన్వాడి కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నటువంటి అంగన్వాడీ టీచర్ శ్రీపెరంబదూర్ జవహరి కుమారి ని మా భారతీయ జనతా పార్టీ మహిళా కార్యకర్త పట్టణ కార్యదర్శి దూడపాక రోజా, అలానే ఆయమ్మను పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సాగర్ సతీమణి ఎడ్ల మౌనిక బోయిన్ పేట మహిళా సోదరీమణులు అంగన్వాడి పిల్లలు, మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా పూలమాల శాలువాతో సన్మానించారు.

ఈ చిరు సన్మానం తో వారిలో మరింత ఉత్సాహాన్ని కల్పిస్తుందని భావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్,పట్టణ మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, నారమళ్ళ కృష్ణ , పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎడ్ల సాగర్, సామల అశోక్, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు గుడ్ల గురువేష్ ,పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి, బోయిన్‌పల్లిలో 2.1 కిలోల గంజాయి పట్టివేత

### ఇద్దరు నిందితుల అరెస్టు.. బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగింత.



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29(వార్త వేదిక సూర్య) :**
గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి నుంచి మొత్తం 2.1 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కుత్బుల్లాపూర్ పరిధిలోని కూకట్‌పల్లి ధనలక్ష్మి సెంటర్ వద్ద ఎక్సైజ్ శాఖకు చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో గుంటూరుకు చెందిన దీవి క్రాంతి అనే వ్యక్తి వద్ద 105 గ్రాముల గంజాయిని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చావని అధికారులు విచారించగా, బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన ప్రవీణ్ కుమార్ తనకు గంజాయి ఇచ్చినట్లు క్రాంతి వెల్లడించినట్లు సమాచారం. దీంతో అధికారులు బోయిన్‌పల్లిలోని ప్రవీణ్ కుమార్ ఇంటిపై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అతని ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మరో రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో రెండు చోట్ల కలిపి మొత్తం 2.1 కిలోల గంజాయిని అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి దీవి క్రాంతి, ప్రవీణ్ కుమార్‌లపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ వెల్లడించారు.

## ప్రణాశీ డే కేర్ సెంటర్‌లో వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన

**మంథని , సెప్టెంబర్ -29 (వార్త వేదిక సూర్య )**



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మంథని లోని ప్రణాశీ డే కేర్ సెంటర్ లో మంగళవారం వయోవృద్ధుల సంక్షేమ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది రాజయ్య (సూపరింటెండెంట్), స్వర్ణలత (ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్), సీడీపీఓ పుష్పలత పాల్గొని వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న టోల్‌ఫ్రీ నంబర్లు, ప్రభుత్వ పథకాలు, సంబంధిత చట్టాల గురించి వివరించారు.

అనంతరం డే కేర్ సెంటర్‌లోని వయోవృద్ధుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. మంథని-1 ఎంఎల్‌హెచ్‌పీ వైద్యురాలు డాక్టర్ శివాని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శశిభూషణ్ కాచే, షబానా, జి. శ్రీలక్ష్మి, డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ పుష్పలత, సీనియర్ సిటిజన్లు కాజా మొయినుద్దీన్, వేప చెట్టు రాజన్న, నూనె రాజేశం, రాజమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. డే కేర్ సెంటర్‌లో మంగళవారం వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ కార్యదర్శి శ్రీనిజ కోయిర్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది రాజయ్య (సూపరింటెండెంట్), స్వర్ణలత (ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్), సీడీపీఓ పుష్పలత పాల్గొని వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న టోల్‌ఫ్రీ నంబర్లు, ప్రభుత్వ పథకాలు, సంబంధిత చట్టాల గురించి వివరించారు.

అనంతరం డే కేర్ సెంటర్‌లోని వయోవృద్ధుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. మంథని-1 ఎంఎల్‌హెచ్‌పీ వైద్యురాలు డాక్టర్ శివాని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శశిభూషణ్ కాచే, షబానా, జి. శ్రీలక్ష్మి, డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ పుష్పలత, సీనియర్ సిటిజన్లు కాజా మొయినుద్దీన్, వేప చెట్టు రాజన్న, నూనె రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఫ్రైడ్ హార్ట్ హాస్పిటల్‌లో ప్రత్యేక అవగాహన

### - ముఖ్య అతిథిగా నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 29:**
వరల్డ్ హార్ట్ డే, ఫ్రైడ్ హార్ట్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరై వైద్యులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. గుండె ఆరోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, ఒత్తిడి నియంత్రణతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.హాస్పిటల్ వైద్యులు డా.అనిల్ మాట్లాడుతూ ప్రజల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యమన్నారు. నూతనంగా అందుబాటులోకి తెచ్చిన లూకాస్-2 చెస్ట్ కంప్రెషన్ మిషన్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ, రేజింతల్ సర్పంచ్ గడిల ఆశిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జార్జ్ ప్రవీణ్ కుమార్, అభిలాష్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్ చదువు శ్రీలత రామ్ చందర్ ముదిరాజ్ కూతురి వర్షిత నూతన వస్త్ర అలంకరణ

**మొయినాబాద్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య )**



మండల పరిధిలోని మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామానికి చెందిన ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రామ్ ముదిరాజ్ కూతురు వర్షిత వస్త్ర వస్త్ర అలంకరణ హిమాయత్ నగర్ గ్రామ పరిధిలో గల పివి కన్వెన్షన్ లో నూతన వస్త్ర అలంకరణ ఘనంగా నిర్వహించారుఆటపాటలతో డీజే సౌండ్ లతో స్టేజి పైకి ఆహ్వానించారు ఈ కార్యక్రమానికి మండల వివిధ రకాల నాయకులు కౌన్సిలర్ శ్రీలత రామ్ చందర్ ముదిరాజ్ కూతురిని ఆశీర్వదించారు కౌన్సిలర్ శ్రీలత రామ్ చందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పిలవగానే వచ్చి మా కూతురిని ఆహ్వానించిన మండల వివిధ రకాల నాయకులకు గ్రామస్తులకు చుట్టాలకు అభినందనలు తెలియజేశారు

## జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి

### తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు గోకర్ శేఖర్ గౌడ్

**పటాన్‌చెరు, వార్తా వేదిక సూర్య సెప్టెంబర్ 28:**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ గోకర్ శేఖర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు జర్నలిస్టులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాలమాకుల ఇనామ్‌షేర్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

### - రూ.32,501లకు లడ్డూను దక్కించుకున్న కోడి ప్రవీణ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**



పాలమాకుల ఇనామ్‌షేర్‌లో టీమ్ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుడి నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. 15 రోజులపాటు ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో కోడి ప్రవీణ్ ఉత్సాహంగా పాల్గొని రూ.32,501లకు గణనాథుడి లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొ నడంతో సందడి నెలకొంది. లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా భావి స్తున్నట్లు ప్రవీణ్ తెలిపారు. అనంతరం నిర్వాహకులు ప్రవీణ్‌ను శాలువా, పూలమాలతో సత్కరించి లడ్డూను అందజేశారు. యువత ఐకమత్యంతో ఉత్స వాలను విజయ వంతంగా నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. చివరగా ప్రత్యేక పూజల అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా భక్తిగీతాలు, డీజే సందడి మధ్య నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

## రాజేంద్రనగర్ క్రీడాకారుల విజయఢంకా..

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**
70వ ఎస్‌జీఎఫ్ఐ రాజేంద్రనగర్ జోనల్ స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌లో రాజేంద్రనగర్ మండల్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 24 బహుమతుల్లో 11 బహుమతులను కైవసం చేసుకుని ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు.ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో అండర్--14, అండర్--17 బాలబాలికల జట్లు విజేతలు, రన్నర్స్‌గా నిలిచాయి. అండర్--14 బాలికల ఖోఖో, అండర్--14 బాలుర ఖోఖో, అండర్--14, అండర్--17 బాలుర వాలీబాల్, అండర్--17, అండర్--14 బాలికల కబడ్డీ, అండర్--14 బాలికల వాలీబాల్‌లో విజేతలుగా నిలిచారు. అండర్--17 బాలికల ఖోఖో, అండర్--17 బాలుర ఖోఖో, అండర్--17 బాలుర కబడ్డీలో రన్నర్స్‌గా నిలిచారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ మండల ఎంఈఓ శంకర్ రాథోడ్ క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. మండల ఇన్‌చార్జ్ గాంగ్య నాయక్‌తో పాటు బాలస్వామి రెడ్డి, వెంకట్, తరుణ్, మహేందర్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

www.vaarthavedikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 132
బుధవారం 30 సెప్టెంబర్ 2026



## సాంస్కృతిక సేవలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ రికార్డు

### జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29(వార్త వేదిక సూర్య)

విమల పాటలు, సాంస్కృతిక సేవలు మరియు ఆమె అందించిన విశిష్ట వారసత్వాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన 50 గంటల నిరంతర సామూహిక సాంస్కృతిక కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్‌కు చెందిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు సంపాదించింది. హైదరాబాద్ న్యూ నల్లకుంట, వీఎస్‌టీ జంక్షన్ సమీపంలోని ఆర్‌టీసీ కళ్యాణ మండపంలో సెప్టెంబర్ 26, 2026న ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ..విమల కళా, సాంస్కృతిక సేవలను స్మరించుకుంటూ ఇంతటి భారీ కార్యక్రమాన్ని నిర్వహించడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

## మంథనిలో నియంతపాలనకు నిదర్శనమే అక్రమ కేసులు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, సెప్టెంబర్ -29 ( వార్త వేదిక సూర్య )



అధికారం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే అక్రమ కేసులు పెట్టించడం కాంగ్రెస్ పార్టీ కి అలవాటేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం పలు కేసులపై మంథని కోర్టులో నాయకులు,కార్యకర్తలతో హాజరైన ఆయన మాట్లాడుతూ మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆరు గ్యారంటీలు,420హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, హామీలు అమలు చేయాలని కోరితే అక్రమంగా కేసులు పెట్టిస్తూ ప్రతిపక్షాలను అణిచివేస్తున్నారని అన్నారు. రాష్ట్రంతో పాటు మంథనిలో నియంత పాలన కొనసాగుతుందని, ఇందుకు తమపై నమోదైన అక్రమ కేసులే నిదర్శనమని అన్నారు. మూడేళ్ల ప్రజాపాలనలో ప్రజలకు తీరని అన్యాయమే జరుగుతుందని, ప్రశ్నించేవారి నోరు మూయించేలా పోలీసులను అడ్డం పెట్టుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎంత ఇబ్బంది పెట్టినా ప్రజల పక్షాన మానీఫెస్టోలోని హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని ఆయన ఈ సందర్భంగా స్పష్టంచేశారు.

## మెరుగు రాజయ్య - కుంటాల వెంకన్న ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, సెప్టెంబర్ -29 ( వార్త వేదిక సూర్య )



హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మంథని మండలం ఖాన్సాయిపేట గ్రామ సర్పంచ్ మెరుగు సురేష్ తండ్రి రాజయ్య ఖన్సాయిపేట గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కుంటాల వెంకన్న ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా అవసరమైన సహకారం అందించాలని వైద్యులకు సూచించారు.

## బ్రాహ్మణ బస్తీలో సీవరేజీ పనులను పరిశీలించిన

### మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29(వార్త వేదిక సూర్య)



సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ బస్తీలో జరుగుతున్న సీవరేజీ లైన్ పనులను మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీలో జరుగుతున్న సీవరేజీ లైన్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆమె అడిగి తెలుసుకున్నారు.అనంతరం డా. సామల హేమ మాట్లాడుతూ,బ్రాహ్మణ బస్తీలో సుమారు రూ.7 లక్షల వ్యయంతో సీవరేజీ లైన్ పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని జలమండలి అధికారులను కోరారు.ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు.అనంతరం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ వద్ద జరుగుతున్న పెన్షన్ వెరిఫికేషన్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు బుధవారం వరకు చివరి తేదీ కావున ఇంకా నూతనంగా పెన్షన్ అప్లై చేసుకున్న వారు వెరిఫికేషన్ కాకపోతే ఎమ్మార్వో కార్యాలయాన్ని లేదా బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ కేంద్రాన్ని సంప్రదించాలని ఆమె కోరారుఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్, ఆర్ ఐ విజయ్,రాములు స్థానికులు పాల్గొన్నారు

# సంగారెడ్డి పట్టణంలో నిర్మల జగ్గారెడ్డి పర్యటన

### అంబేద్కర్ స్టేడియం లో నేషనల్ లెవల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్ ఎంపిక ప్రక్రియ లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందజేత

### ప్రైడ్ ఆసుపత్రిలో మెకానికల్ సీపీఆర్ పరికరాన్ని ఆవిష్కరించిన నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి వార్త వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 29:

మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మంగళవారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన నేషనల్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు.జాతీయ స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను ఆమె పరిశీలించారు. నవంబర్ 14, 16 తేదీల్లో జిల్లాలోని వోక్సెన్‌లో జరగనున్న పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విజేతలకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోహైల్ అలీ, కార్యదర్శి జావిద్ అలీ,



రవి, పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రైడ్ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరికరాల ప్రారంభం**

అనంతరం సంగారెడ్డి పట్టణంలోని ప్రైడ్ హాస్పిటల్‌లో నూతన వైద్య పరికరాలను నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఉపయోగపడే మెకానికల్ సీపీఆర్ (జూ=) పరికరాన్ని ఆమె ప్రారంభించారు. అలాగే గుండెలోని రక్తనాళాల్లో వాల్వ్ బ్లాకేజీ పరిమాణాన్ని గుర్తించేందుకు ఉపయోగపడే ఆధునిక వైద్య పరికరాన్ని కూడా ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేగంగా, మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ మాథ్యూస్, డాక్టర్ అనిల్,నాయకులు ప్రవీణ్, కూన వేణు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందంజలో రామ్‌దేవ్‌రావు హాస్పిటల్

### ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా వాకథాన్, ఉచిత కార్డియాలజీ వైద్య శిబిరం. దాదాపు 406 మందికి ఉచిత సేవలు.

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య) :

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ ఆధ్వర్యంలో వాకథాన్, ఉచిత కార్డియాలజీ వైద్య శిబిరం నిర్వహించారు. హృదయ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడం, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యాన్ని తెలియజేయడం ఈ కార్యక్రమాల లక్ష్యమని హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ కార్యక్రమంలో భాగంగా, కుముదినీదేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్, లయన్స్ క్లబ్ ఆఫ్ సనాతన సహకారంతో వాకథాన్ నిర్వహించారు. ప్రముఖ రేకీ థెరపీ గ్రాండ్ మాస్టర్, రచయిత్రి, ఫ్యామిలీ కౌన్సిలర్, సామాజిక కార్యకర్త లక్ష్మీ కమలాకర్ పచ్చజెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు. నిత్యం వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వాకథాన్‌లో గైనకాలజిస్టులు డా. చాయాదేవి, డా. ప్రమోదిని, డా. మంజుల, డా. సుమన్ లత; కార్డియాలజిస్టులు డా. ప్రదీప్ రెడ్డి, డా. శ్రీకాంత్; రేడియాలజిస్టులు డా. లోకేష్ రెడ్డి, డా. మౌనిక, ఈఆర్ ఫిజీషియన్లు డా. స్వాతి రెడ్డి, డా. సుమ, డా. వీరభద్ర; పాథాలజిస్టులు డా. పావని, డా. చందన పాల్గొన్నారు. వీరితో పాటు డా. సుధారాణి (అనస్థీషియా), డా. డి. నాగేంద్ర (పల్మనాలజిస్ట్), డా. రోహిత్ నాయక్ (న్యూరో సర్జన్), డ్యూటీ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఇతర



హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాకథాన్ అనంతరం వైద్యులు గుండె జబ్బుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఉచిత కార్డియాలజీ వైద్య శిబిరంలో బీపీ, జీఆర్‌బీఎస్ (రక్తంలో చక్కెర), ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలతో పాటు కార్డియాలజీ వైద్యుల సంప్రదింపులను అందించారు. శిబిరానికి విశేష స్పందన లభించగా, మొత్తం 406 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ మేనేజ్‌మెంట్ మార్గదర్శకత్వంలో, డా. కమలాకర్, డా. ప్రదీప్ రెడ్డి, డా. యోబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. సహకరించిన వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, లయన్స్ క్లబ్ సభ్యులు, పాల్గొన్న ప్రజలందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.ప్రజల ఆరోగ్యం -- మా బాధ్యత" అనే స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామని, భవిష్యత్తులోనూ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలను కొనసాగిస్తామని హాస్పిటల్ యాజమాన్యం పేర్కొంది.

# 111 జీవోకు తూట్లు.. విక్రమార్కులకే ముడుపుల రూట్లు!

### -ఎమ్మార్వో ఆఫీస్ పక్కనే చట్టానికి పాతర!

### -ఎయిర్‌పోర్ట్ అధికారుల హెచ్చరికలకూ కేర్ లేదు.. నిబంధనలకూ విలువ లేదు!

### -అక్రమ నిర్మాణాలపై సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి నిప్పులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :

కట్టేవాడు ఏడు ఎనిమిది అంతస్తులు కడుతుంటే.. జేబులు నింపుకునే అధికారులు 'చిల్లర' నోటీసులు ఇస్తూ నాటకాలాడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి సంచలన ఆరోపణలు చేశారు. నిబంధనలను కాపాడాల్సిన శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముక్కు కిందే 111 జీవోను నిలువునా పూడ్చిపెడుతున్నా అధికారులు చోద్యం చూడటం వెనుక కాసుల కక్కుర్తే కారణమని మండిపడ్డారు.

?రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ భద్రతకే ముప్పు తెచ్చేలా పక్కనే ఉన్న బస్తీల్లో ఎత్తైన భవనాలు నిర్మించవద్దని విమానాశ్రయ అధికారులు నెత్తినోరు బాదుకుంటున్నా మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారుల చెవులకు ఎక్కడం



లేదన్నారు. శంషాబాద్ పరిధిలోని ఏకే టౌన్‌షిప్‌లో ఎయిర్‌పోర్ట్ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఏడెనిమిది అంతస్తుల లేక్వ్యూ భవనాలు వెలుస్తున్నా అధికారుల కళ్లు మూసుకుపోయాయా అని ప్రశ్నించారు..?నోటీసులు పంపిన మున్సిపల్ అధికారుల ముఖాన "మీ నోటీసుల విలువ ఎంత?" అంటూ బిల్డర్లు బేఖాతరు చేస్తుంటే, ఆ నోటీసులు కాగితాలకే పరిమితం కావడం లంచాల పర్వానికి నిదర్శనం కాదా అని ధ్వజమెత్తారు. భూకబ్జాదారులు, అక్రమ భవన యజమానుల ఆగడాలకు తక్షణమే అడ్డుకట్ట వేసి, వారితో కుమ్మక్కైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా అంగారక చతుర్ధి వేడుకలు

### ఆలయ పూజారి పల్లి రామ్

మంథని, సెప్టెంబర్ -29 (వార్త వేదిక సూర్య )

భాద్రపద మాసం శుక్లపక్షంలో మంగళవారం వచ్చిన అంగారక చతుర్థి ఎంతో విశిష్టత సంచరించుకుంది. వినాయక నవరాత్రుల ఉత్సవాల తర్వాత అంగారక చతుర్థి రావడం ఎంతో శ్రేష్టమైనది. మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయి. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయష్కారం. అలాగే ఈ రోజున దీక్ష తీసుకున్న భక్తులు ఉద్యాపన చేసుకోవడం ఎంతో అనుకూలమైనది. భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శ్రావణమాసంలో వచ్చిన అంగారక చతుర్థి ఎంతో విశిష్టమైనది. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని మంగళవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గణపతికి ఇష్టమైన వారం మంగళవారం అలాగే నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున "ఓం గం గణపతియై నమః " అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది ఏడాదిలో ఒకసారి మంగళవారం వచ్చే చతుర్థి ని అంగారక అంటారు. ఈ రోజున రాత్రి 9 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయష్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.



# నల్లగొండ



## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,సెప్టెంబర్-29 (వార్త వేదిక సూర్య )

ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరంగా, సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కార్యాలయాల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఫైళ్లు, రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.

ప్రజలకు అవసరమైన సమాచారం, సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, ప్రజల సమస్యలను నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు రూ. లక్ష చెక్కు అందజేత

### - ఇందిరాగాంధీ హౌసింగ్ బోర్డు సొసైటీ అధ్యక్షులు సంకురి జయప్రకాష్, ఉపాధ్యక్షులు కె. ఎల్లప్ప

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :



కాలనీలో భద్రతను పెంపొందించేందుకు ఇందిరాగాంధీ హౌసింగ్ బోర్డు సొసైటీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సిసి కెమెరాల కొరకు సొసైటీ ప్రతినిధులు ఒక లక్ష రూపాయల చెక్కును పహాడీషరీఫ్ సిఐ బి. లక్ష్మీనారాయణ రెడ్డికి అందజేశారు.?ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు సంకురి జయప్రకాష్, ఉపాధ్యక్షులు కె. ఎల్లప్ప మాట్లాడుతూ... నేటి సమాజంలో నేరాల నియంత్రణకు, కాలనీవాసుల రక్షణకు సిసి కెమెరాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, వీటి ఏర్పాటు వల్ల ఏవైనా అవాంఛనీయ ఘటనలు లేదా నేరాలు జరిగితే నిందితులను క్షణాల్లో గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. కాలనీల భద్రతలో ప్రజలు భాగస్వామ్య మవ్వడం అభినందనీయమని సిఐ లక్ష్మీనారాయణ రెడ్డి కొనియాడారు.?ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ సిబ్బంది, ఇందిరాగాంధీ హౌసింగ్ బోర్డు సొసైటీ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్ -29 ( వార్త వేదిక సూర్య )



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రోడ్డు భద్రత ప్రమాణాల అమలు, తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని జంక్షన్ల వద్ద ఉన్న ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్--కాట్నపల్లి నిరుకుళ్ల వద్ద గ్రామసభ తీర్మానం మేరకు అవసరమైన చోట యూ టర్న్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుపై పశువులను వదిలే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం రూ.10 వేల జరిమానా విధించి, పశువులను గోశాలలకు తరలించాలని ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, హెచ్‌కేఆర్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన మేర రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ సజావుగా జరిగేలా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని సంబంధిత వీధి వ్యాపారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పట్టణంలోని డివైడర్లను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టౌన్‌లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన యూ టర్న్‌లను సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రామగుండం నగరంలో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్డు స్ట్రిప్స్, రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను త్వరగా పంపాలని పోలీస్ అధికారులకు సూచించారు.

జిల్లాలోని రహదారుల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ వాహనాలు, కార్ల ముందు, వెనుక భాగాల్లో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటి వాటి వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇవి చట్టవిరుద్ధమైన చర్యలని ప్రజలకు తెలియజేస్తూ రోడ్డు భద్రత నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, రోడ్డు భద్రత ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# నాగర్‌కర్నూల్



## కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం ఆడపిల్లలకు అండగా ఉంటూ కళ్యాణ లక్ష్మి చెక్కుల ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వివిధ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఒక సంజీవిని అని ఎమ్మెల్యే రాజేష రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, ఎమ్మార్వో తబితా రాణి, వైస్ చైర్మన్ బాదం రమేష్, పట్టణ అధ్యక్షులు జక్కా రాజ్ కుమార్, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ

**నాంపల్లి సెప్టెంబర్ 29(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మార్వో అంబాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల యాదవ్, సర్పంచులు, ఉప సర్పంచ్లు ,నాయకుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో అంబాటి ఆంజనేయులుతో కలిసి ప్రజాప్రతినిధులు అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు.

రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు విశేషంగా పాల్గొన్నారు.

## యూనిసెఫ్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు

**సూర్యాపేట బ్యూరో సెప్టెంబర్ 30:( వార్త వేదిక సూర్య)**



సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం యూనిసెఫ్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో బాలల సంరక్షణ – అధికారుల పాత్రపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బాలల సంరక్షణ, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజిక వ్యవస్థలు పిల్లలపై చూపుతున్న ప్రభావం, బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్, బాల్య వివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి శాఖ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

యూనిసెఫ్ రిసోర్స్ పర్సన్ ఫిలిప్పే మాట్లాడుతూ, బాలల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు శాఖల వారీగా యాక్షన్ ప్లాన్, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఆర్వో ప్రేమ్ రాజ్, ట్రైనీ కలెక్టర్లు రవితేజ, అనుష, టి. వసంత్, డీడబ్ల్యూఓ కె. నరసింహారావు, బీసీ సంక్షేమ అధికారి విశాల్ ధార, ఆర్డీవో పురుషోత్తం రెడ్డి, డీఐఈవో సులోచన రాణి, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, పోలీస్, రవాణా, ఫైర్ సేఫ్టీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ సెప్టెంబర్ 29 ( వార్తా వేదిక సూర్య)**



మాల్ పట్టణంలో జరిగిన మహీరా పుట్టినరోజు వేడుకల్లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారి మహీరాను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి మహీరాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రమావత్ రవీంద్ర కుమార్, చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,మాజీ సర్పంచ్ ఉడత అక్రమ్ యాదవ్, అరేకంటి రాములు,సుమన్ నాయక్, జైపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి

### చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి: అంకురీ నర్సింహ, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**దేవరకొండ సెప్టెంబర్ 29( వార్త వేదిక సూర్య):-**
ఈ రోజు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి చినేని జాని గారి ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఈడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య మరియు ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అంకురి నర్సింహ గారు మాట్లాడుతూ గడిచిన మూడు ఆర్థిక సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపులో జాప్యం చేయడంతో పాటు, కేటాయించిన నిధులను సైతం పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. బడ్జెట్ లో 40 కోట్లు రూపాయలు ప్రకటించి రాష్ట్రంలో కాని జిల్లాలో కానీ నాలుగు రూపాయలు ఖర్చు చేయలేదని జిల్లాకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఎస్సీల అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతకు స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం, జీవనోపాధి కల్పించే పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, దళితులకు అందాల్సిన ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాలను వారికి చేరేలా చేయడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు.



అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి అర్హులైన దళితులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల దళిత డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు. దళితులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు,

ఎస్సీల హక్కులు, ఆర్థిక సాధికారత కోసం బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని వారం రోజుల్లో కార్యాచరణ ప్రకటించాలని లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరపు లింగస్వామి మాస శ్రీనివాస్ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, మాజీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉబ్బపల్లి నంద, చిత్రం ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు మేదరి సైదులు, జిల్లా కోశాదికారి అదిమల్ల దేవేందర్ జిల్లా నాయకులు చింతపల్లి వెంకన్న, ఎస్సీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు పొలిమేర నర్సింహ, నల్లగొండ లింగయ్య, ఎర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# నామాపురంలో రూ.2.55 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి

**గట్టుప్పల. సెప్టెంబర్ 29. వార్త వేదిక సూర్య:**
గట్టుపల్ మండలంలోని నామాపురం గ్రామంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు రూ.2.55 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామాపురం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు నూతన సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిన అనంతరం ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గడంతో పాటు వోల్టేజ్ సమస్యలు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. అలాగే గృహ వినియోగదారులు, వ్యాపార సంస్థలు, చిన్న పరిశ్రమలకు కూడా నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.



ప్రాంత అభివృద్ధిలో విద్యుత్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని, నామాపురంలో ఏర్పాటు కానున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ ద్వారా భవిష్యత్‌లో విద్యుత్ డిమాండ్‌ను కూడా సమర్థవంతంగా తీర్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గట్టుప్పల మండల అధ్యక్షుడు విరమల్ల శ్రీశేలం, తహశీల్దార్ రాములు,సర్పంచ్ లు బిమానపల్లి రామయ్య, నామని జగన్నాధం,సింగం వెంకటేశం,కంచుకట్ల సంపత్,రావుల రమేష్,చేరుపల్లి ఆంజనేయులు,ఉప సర్పంచ్ కంచుకట్ల సుదర్శన్, దోర్నాల భరద్వాజ నేత,విద్యుత్ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత 36వ రైతు మహాసభలు జయప్రదం చేయండి



### సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి సెప్టెంబర్ 29(వార్త వేదిక సూర్య)**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం వీర తెలంగాణ పోరాట పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న అఖిల భారత 36వ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో రైతులు, వ్యాపారస్తులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రైతు సంఘం జాతీయ నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు, ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధర, నాణ్యమైన ఎరువుల సరఫరా, వ్యవసాయ రంగంపై ప్రభుత్వాల విధానాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నాంపల్లి ప్రాంతంలోని లక్ష్మీనాపురం రిజర్వాయర్‌ను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు అందించాలని నాగార్జున డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న భారత్––అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రైతాంగానికి ప్రమాదకరమని, విద్యుత్ సంస్కరణ బిల్లు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. ఢిల్లీలో రైతులు ఏడాది పాటు నిర్వహించిన పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు స్పందించకపోతే భవిష్యత్‌లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, కామిశెట్టి యాదయ్య, కామిశెట్టి శ్రీకాంత్, కోటిరెడ్డి, మోహన్ రెడ్డి, చలమల అశోక్ రెడ్డి, వీ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు - ఎస్పీ నరసింహ, ఐపీఎస్

**సూర్యాపేట బ్యూరో సెప్టెంబర్ 29:( వార్త వేదిక సూర్య)**
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అది అసాంఘిక చర్యగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్ హెచ్చరించారు. రోడ్ల పక్కన, కల్వర్టుల వద్ద, పాఠశాలలు, ఆట స్థలాలు, పార్కులు, ప్రజలు సంచరించే ప్రాంతాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడమే కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. మద్యం సేవించి గొడవలకు పాల్పడటం, అసభ్యంగా ప్రవర్తించడం, ఇతరులను ఇబ్బందులకు గురి చేయడాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

వైన్ షాపుల వద్ద బహిరంగంగా మద్యం తాగకుండా చూడాల్సిన బాధ్యత యజమానులదేనని, ప్రతి వైన్ షాప్ ముందు "బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం" అనే హెచ్చరిక బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పొలాల గట్లు, కల్వర్టులు, వ్యవసాయ భూముల్లో మద్యం తాగి ఖాళీ సీసాలను పడేయడం వల్ల రైతులు, కూలీలు గాయపడే ప్రమాదం ఉందన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపడం, గుంపులుగా చేరి ఇబ్బంది కలిగించడం మానుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిఘా కొనసాగుతుందని, నిబంధనలు



ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పెదలకు వరం

### ఎమ్మెల్యే - పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య)**
సిఎంఆర్ఎఫ్ చెక్కులు పెదలకు వరమని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫల్మండి బిదల బస్తికి చెందిన మల్లారెడ్డి అనారోగ్యతంతో గత కొన్ని రోజులుగా బాధపడుతున్నారు. వెంటనే ఈ విషయం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ముఖ్యమంత్రి కార్యాలయానికి సంప్రదించి రూ:1.50 లక్షల వైద్య చికిత్సకు ఎల్ఓసి మంజూరు చేయించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఏ అవసరానికైనా కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్, పాకసాయి తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29(వార్త వేదిక సూర్య)**




గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. మంగళవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత గుండె వైద్య శిబిరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక మాట్లాడుతూ..ఆరోగ్యవంతమైన సమాజం, ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు బీపీ, షుగర్, సిటీ క్యాల్షియం స్కాన్, ట్రెడ్‌మిల్ టెస్ట్ వంటి వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అలాగే సీనియర్ కార్డియాలజిస్ట్‌లచే ఉచిత వైద్య సలహాలు, గుండె సంబంధిత సమస్యలపై సంప్రదింపులు అందించారు.

## బొమ్మెర లాలయ్య మృతి బాధాకరం

### రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య):-**



నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన బొమ్మెర లాలయ్య మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పెద్దమునిగల్ గ్రామంలో బొమ్మెర లాలయ్య మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. లాలయ్య మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. లాలయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ అరేకంటి రాములు,సర్పంచ్ దూద బావోజీ, వడత్య బాలు, కుంటిగోర్ల నాగరాజు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**గట్టుప్పల. సెప్టెంబర్ 29. వార్త వేదిక సూర్య:**



గట్టుప్పల్ మండలంలోని నామా పురం గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ఎమ్మెల్సి నెల్లికంటి సత్యం తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబనికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని లక్ష్యం తో ఈ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాలు ఉచిత విద్య సేవలు ఆరోగ్య శ్రీ ప్రభుత్వ అందించే పథకం లబ్ధి పొందేందుకు పేదలకు ఒక భరోసా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాములు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విరమల్ల శ్రీశేలం, సర్పంచ్ లు బిమానపల్లి రామయ్య, నామని జగన్నాధం,సింగం వెంకటేశం,కంచుకట్ల సంపత్,రావుల రమేష్,చేరుపల్లి ఆంజనేయులు,ఉప సర్పంచ్ కంచుకట్ల సుదర్శన్, దోర్నాల భరద్వాజ నేత. తదితరులు పాల్గొన్నారు

## పిల్లి గుండ్ల రామాలయం ఆలయ నిర్మాణానికి బోరు ఏర్పాటు

**గట్టుప్పల. సెప్టెంబర్29. వార్త వేదిక సూర్య**

:ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో గట్టుప్పల్ మండల కేంద్రంలోని సీతారామచంద్ర ఆలయ ప్రాంగణంలో బోరును ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణ పనులతో పాటు భక్తులకు, ఆలయ అవసరాలకు నీటి సౌకర్యం అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి బోరు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు రావుల రమేష్, సింగం వెంకటేశం, మెరుగు శ్రీను, చందా వెంకటేశం తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భరద్వాజ్, లక్ష్మయ్య, బాల్ రెడ్డి, నరేందర్, శేఖర్ గౌడ్ , శంకర్, కార్యకర్తలు హాజరయ్యారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 132
బుధవారం
30 సెప్టెంబర్ 2026



## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

### మేకల రాజేందర్ రెడ్డి

### డీసిసి జనరల్ సెక్రటరీ -నల్లగొండ

దేవరకొండ సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య):- ఓట్లచోరీ వ్యవహారంలో సీఇ సీ జ్ఞానేష్ కుమార్ బీజేపీ అనుకూల ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూ నేడు డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత గారి ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా మరియు దిష్టి బొమ్మ దగ్ధం నిరసన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, కోట్లాది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలు నిష్పాక్షికంగా లేవని, ప్రజాస్వామ్యానికి హాని కలిగిస్తున్నాయని వారు అన్నారు. ఆయన వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని, తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు

## ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం ప్రారంభం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్తా వేదిక సూర్య )



కీర్తిశేషులు పక్కీరు వెంకట్‌రెడ్డి, ఆయన సతీమణి కీర్తిశేషులు పక్కీరు కళావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు రఘు, జ్యోతి రెడ్డి (యు. ఎస్. ఏ) ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. శంకర నేత్రాలయ, చెన్నై వారి సహకారంతో ఈ నెల 29 వ తేదీ మంగళవారం నుంచి అక్టోబర్ 6 వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగనుంది. శిబిరాన్ని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉచితంగా నేత్ర వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు అందించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రఘు, జ్యోతి రెడ్డిలను అభినందించారు. ఈ శిబిరంలో కంటి శుక్లాలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ప్రత్యేక వాహనంలోనే శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో పాటు కంటిలో లెన్స్‌లు అమర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు గుమ్మల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కోమటిరెడ్డి శారద, మద్ది అనిత, యాస లలిత, పక్కీరు వెంకట్‌రెడ్డి, సర్పంచ్ మామిళ్ల హైమా నగేష్, కుద్దాల కిరణ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా కలకుంట్ల వినోద్ కుమార్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్తా వేదిక సూర్య )



రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (సమా చార హక్కు సేవా సొసైటీ) నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా అనుముల మండలం, పులిమామిడి గ్రామానికి చెందిన కలకుంట్ల వినోద్ కుమార్ నియమితు లయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కె. బాబు రామ్ నాయక్ నియామక పత్రాన్ని జారీ చేశారు. వినోద్ కుమార్ సమాజ సేవ పట్ల కనబరుస్తున్న అంకితభావం, నాయకత్వ లక్షణాలను గుర్తించి ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు బాబు రామ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం--2005 పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు అవినీతి నిర్మూలనకు సంస్థ పరంగా కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కలకుంట్ల వినోద్ కుమార్ సొసైటీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## చిన్న వడ్డెమన్--ఉంద్యాల వాగుపై బ్రిడ్జికి రూ.3 కోట్ల నిధులు..

### ఏళ్లుగా ఉన్న రాకపోకల సమస్యకు పరిష్కారం..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):



దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలంలోని చిన్న వడ్డెమన్--ఉంద్యాల గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంర్ ) చొరవతో మంజూరు చేయించినట్లు స్థానికులు తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే చిన్న వడ్డెమన్, ఉంద్యాల గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాగు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుపై చిన్న వడ్డెమన్ గ్రామస్థులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామస్థులు కోరారు.

# తుపాకీ తూటాలకు కృష్ణజింక బలి

### జింకను వేటాడి మాంసం తరలిస్తున్న తొమ్మిది మంది అరెస్ట్..

### తుపాకీ, 19 బుల్లెట్లు, 13 కిలోల మాంసం స్వాధీనం

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య): నారాయణపేట జిల్లాలో కృష్ణజింకను తుపాకీతో వేటాడి హతమార్చి, మాంసాన్ని హైదరాబాద్‌కు తరలిస్తున్న తొమ్మిది మందిని షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఊట్కూర్ మండలంలోని లక్ష్మీపల్లి అటవీ ప్రాంతానికి ఆదివారం రెండు వాహనాల్లో వెళ్లిన నిందితులు తుపాకీతో కృష్ణజింకను వేటాడి చంపారు. అనంతరం జింక తల, కాళ్లు, ఇతర శరీర భాగాలను అక్కడే తొలగించి, మాంసాన్ని మాత్రమే తీసుకుని హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో షాద్‌నగర్ సమీపంలోని రాయికల్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా నిందితుల బండారం బయటపడింది. వారి వద్ద నుంచి సుమారు 13 కిలోల జింక మాంసం, ఒక తుపాకీ, 19 బుల్లెట్లు, స్కార్పియో వాహనం, ఎనిమిది సెల్‌ఫోన్లు, రెండు టార్చిలైట్లు, కెమెరా, రూ.28,590 నగదును స్వాధీనం చేసుకున్నారు. సోమవారం అమన్‌గల్ అటవీశాఖ సిబ్బందితో కలిసి



జిల్లా ఫారెస్టు రేంజ్ అధికారి కమాలోద్దీన్, బీట్ అధికారి సంతోష్ నిందితులను ఘటనా స్థలానికి తీసుకెళ్లి పరిశీలించారు. ఘటనపై అటవీశాఖ అధికారులు తదుపరి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎండీ హాజీఉద్దీన్, మీర్ ముక్తార్ అలీ, ఎండీ తాజముల్, మీర్ రాజా అలీఖాన్, ఖుర్రమ్ ఖాన్, సయ్యద్ సల్మాన్ అలీ, ఎండీ అఫ్రోజ్ ఖాన్, ఎండీ అబ్దుల్ అజీజ్, ఎండీ రియాజ్.లను అరెస్టు చేశారు.

# ఎంవీఎస్ జూనియర్ కళాశాలకు కొత్త భవనం

### రూ.7.95 కోట్లతో ఆధునిక వసతుల కల్పన..

### త్వరలో భూమిపూజ చేయనున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య): మహబూబ్‌నగర్ పట్టణంలోని చారిత్రాత్మక ఎంవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల రూపురేఖలు మారనున్నాయి. కళాశాల నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.7.95 కోట్ల నిధులు మంజూరు చేసింది. నూతన భవన నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి త్వరలో భూమిపూజ చేయనున్నట్లు సమాచారం. సుమారు ఆరు ఎకరాల విస్తీర్ణంలో నూతన భవనాన్ని నిర్మించనున్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు, పరిపాలనా విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. సైన్స్ విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ విభాగాలకు ఆధునిక ప్రయోగశాలలు నిర్మించనున్నారు. అలాగే డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలతో తరగతి గదులు, రీడింగ్ రూమ్‌తో కూడిన



గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులకు నిరంతర శుద్ధ తాగునీరు, బాలబాలికలకు ప్రత్యేక శౌచాలయాలు, క్రీడా మైదానం వంటి మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. నూతన భవనం అందుబాటులోకి వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే అవకాశం ఉందని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.

# బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన ఏకలవ్య కళాశాల విద్యార్థులు



### మొక్కలు, ఔషధ వనరులు, జీవ వైవిధ్యంపై అవగాహన..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య): జడ్చర్లలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను బాలానగర్ మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, గార్డెన్ సమన్వయకర్త విద్యార్థులకు స్వాగతం పలికి బొటానికల్ గార్డెన్ ఏర్పాటు, అభివృద్ధి, ప్రాధాన్యతను వివరించారు. గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య వివిధ విభాగాలను విద్యార్థులకు చూపిస్తూ మొక్కల రకాలు, ఔషధ మొక్కలు, వాటిపై ఆధారపడి జీవించే కీటకాలు, సీతాకోకచిలుకలు, పక్షుల గురించి వివరించారు. కాక్టస్ హౌస్‌లోని వివిధ రకాల కాక్టస్ మొక్కలను విద్యార్థులు పరిశీలించారు. వాటి సేకరణ, సంరక్షణ, అభివృద్ధి పద్ధతులను సమన్వయకర్త వివరించారు. పాఠ్యాంశాల్లో చదివిన డయాస్కోరియా, క్యాలోఫిల్లం, బ్రయోఫిల్లం తదితర మొక్కలను ప్రత్యక్షంగా చూసే అవకాశం విద్యార్థులకు



లభించింది. అలాగే ఎర్రచందనం, శ్రీగంధం, మహాగని, టేకు వంటి విలువైన కలప జాతుల ప్రాధాన్యత, వాటి విలువ, సాగు ద్వారా రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. జీవ వైవిధ్య సంరక్షణ, విద్యా కేంద్రంలో సంరక్షిస్తున్న వివిధ రకాల పాములను కూడా విద్యార్థులు పరిశీలించారు. విషపూరిత, విషరహిత పాముల మధ్య తేడాలు, వాటి గుర్తింపు లక్షణాలు, పాముకాటుకు సంబంధించిన ప్రాథమిక అవగాహనను వారికి వివరించారు. పాములను సురక్షిత పద్ధతిలో పట్టి చూపించడంతో విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ కళాశాల అధ్యాపకులు వినయ్, కిరణ్, పరిశోధక విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి

### చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి.

### అంకురీ నర్సింహా, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్తా వేదిక సూర్య ) భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి చినేని జాని ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఈడి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య , ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురీ నర్సింహ మాట్లాడుతూ.. గడిచిన మూడు ఆర్థిక సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపులో జాప్యం చేయడంతో పాటు, కేటాయించిన నిధులను సైతం పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. బడ్జెట్ లో 40 కోట్లు రూపాయలు ప్రకటించి రాష్ట్రంలో కాని జిల్లాలో కానీ నాలుగు రూపాయలు ఖర్చు చేయలేదని జిల్లాకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎస్సీల అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతకు స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం, జీవనోపాధి కల్పించే పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, దళితులకు అందాల్సిన ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాలను వారికి చేరేలా చేయడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు.



అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి అర్హులైన దళితులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల దళిత డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు. దళితులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు, ఎస్సీల హక్కులు, ఆర్థిక సాధికారత కోసం బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని వారం రోజుల్లో కార్యాచరణ ప్రకటించాలని లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరపు లింగస్వామి మాస శ్రీనివాస్ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, మాజీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉబ్బపల్లి నంద, చిత్రం ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు మేదరి సైదులు, జిల్లా కోశాదికారి అదిమల్ల దేవేందర్ జిల్లా నాయకులు చింతపల్లి వెంకన్న, ఎస్సీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు పొలిమేర నర్సింహా, నల్లగొండ లింగయ్య, ఎర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్

## ఎమ్మెల్సీ ఎన్నికలకు మక్తల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి..

### సహ ఇన్‌చార్జీలుగా కర్నె స్వామి, జిందే జ్యోతి శ్రీనివాస్, జయానంద్ రెడ్డి...

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):



త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డిని నియమించినట్లు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. ఆయనతో పాటు సహ ఇన్‌చార్జీలుగా కర్నె స్వామి, జిందే జ్యోతి శ్రీనివాస్, జయానంద్ రెడ్డిలను నియమించినట్లు వెల్లడించారు.

మక్తల్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో పట్టభద్రులను గుర్తించి, అర్హులైన వారి పేర్లను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని డీకే అరుణ సూచించారు. ఎన్రోల్‌మెంట్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.

ఈ సందర్భంగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పట్టభద్రులను గుర్తించి, అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కొన్నూరు సర్పంచ్ రసూల్‌బీ గూడుషా

### బీఆర్ఎస్ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తల చేరిక

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):



దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. మదనాపురం మండలం కొన్నూరు గ్రామ సర్పంచ్ రసూల్‌బీ గూడుషాతో పాటు బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మంగళవారం జరిగిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంర్ ), స్థానిక నాయకుడు శరత్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములుగా పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీ తీర్థం పుచ్చుకున్నామని పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీ, భూముల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు రావాలి..

### బుధవారం జడ్చర్లలో సమావేశం..

### డా. అనురాధ మార్గరేట్ పిలుపు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):



జడ్చర్లలోని ఎంబీ మిషన్ కాంపౌండ్‌కు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు బుధవారం 30-09-2026 ఉదయం 6 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు డా. అనురాధ మార్గరేట్ తెలిపారు. ఎంబీ మిషన్ కాంపౌండ్‌లో జరిగే ఈ సమావేశానికి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రూపులకు చెందిన వారు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు. మెడికల్ కాలేజీ, భూముల పరిరక్షణకు అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమస్య ఎవరికో వచ్చినదిగా భావించకుండా, అందరి సమస్యగా పరిగణించి పరస్పరం అండగా నిలవాలని సూచించారు. ఎంబీ మిషన్ ఆసుపత్రి ద్వారా సేవలు పొందిన వారు కుల, మత భేదాలు లేకుండా సమావేశానికి హాజరై తమ సహకారం అందించాలని ఆమె కోరారు. ఎలాంటి విభేదాలకు, పట్టింపులకు తావివ్వకుండా అందరూ ఒక్కటిగా నిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నవాబుపేట పీఏసీఎస్ మహాజన సభ విజయవంతం..

### రైతుల సంక్షేమం, సంఘం అభివృద్ధిపై చర్చ..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):



నవాబుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మహాజన సభ మంగళవారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ, రైతుల సంక్షేమానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సభ్యులు చర్చించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు సహకార సంఘం కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు అంశాలపై తీర్మానాలు చేశారు. రైతులకు అందుబాటులో ఉండేలా సంఘం సేవలను మరింత విస్తరించాలని నిర్ణయించారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రతాప్, వెంకటేష్, శశిధర్‌రెడ్డి, రాజు, ఆంజనేయులు, సిద్ధిరామిరెడ్డి, బాలమ్మ, కృష్ణయ్య, నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, చెన్నయ్య, సర్పంచులు రవీందర్, యాదగిరి, బాలరాజు, బాలకిష్టమ్మ, రాములు, విశాల శివకుమార్, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల రైతు నాయకులు, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ

# అండర్-14, అండర్-17 మల్కంబ్ ఎంపిక పోటీలు

**చౌటుప్పల్ 29, (వార్త వేదిక సూర్య) :**

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్‌లోని ట్రినిటీ హైస్కూల్ ప్రాంగణంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అండర్-14, అండర్-17 బాల, బాలికల మల్కంబ్ ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్-14, అండర్-17 విభాగాల బాల, బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారుల ప్రతిభ, నైపుణ్యం మరియు క్రీడా ప్రదర్శన ఆధారంగా ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ మల్కంబ్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.

ఎంఈఓ శ్రీ గురువారావు గారు మాట్లాడుతూ మల్కంబ్ క్రీడ విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, సమతుల్యత, ఏకాగ్రత, చురుకుదనం మరియు క్రమశిక్షణ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి,



వారికి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో అవకాశాలు కల్పించడమే ఈ ఎంపిక పోటీల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, మల్కంబ్ వంటి భారతీయ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించి, వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంఈఓ శ్రీ గురువారావు గారు, పీఈటీఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి గారు, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి శ్రీ లింగయ్య గారు, జెడ్‌పీహెచ్‌ఎస్ కోయిలగూడెం పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ మట్టయ్య గారు, ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ శ్రీ కె.వి.బి. కృష్ణారావు గారు, ట్రినిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కమ్ డైరెక్టర్ శ్రీమతి ఉజ్జిని మంజుల గారు, తెలంగాణ మల్కంబ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. గోపాల్ గారు మరియు వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.





**తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు**

అండర్-14 బాలికలు
1. ఎన్. వైష్ణవి
2. ఎం. మేఘన
3. పి. హారిణి
4. కె. కావ్య శ్రీ
5. చ. హర్షిత
6. ఎన్. నిత్య శ్రీ

అండర్-14 బాలురు
1. బి. చరణ్
2. వేదమానస్
3. డి. యశ్వంత్
4. చ. విఘ్నేష్
5. చ. సంజయ్ కుమార్
6. బి. ఆదిత్య

అండర్-17 బాలురు
1. చ. దీక్షిత్
2. యు. రాధే శ్యామ్
3. పి. శశాంక్
4. జి. చిద్విలాస్
5. కె. కరణ్
6. ఎ. సాయికార్తిక్

అండర్-17 బాలికలు
1. ఎ. ఆకాంక్ష
2. ఎన్. మోక్షిత
3. కె. కృతిక
4. ఎ. వైష్ణవి
5. ఎస్. సహితి
6. జి. ప్రణవి





# యాదాద్రి భువనగిరి

## 12 ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 29 ( వార్తా వేదిక సూర్య ):**

యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ అనుమతించిన పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. కమిషనర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాల మేరకు ఈ నియామక ప్రక్రియ చేపడుతున్నారు. పోస్టు: మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ,ఖాళీలు: 12, అర్హత: వీదీదీూ, దీూమీూ లేదా స్టాఫ్ నర్స్‌తో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి. వేతనం: – వీదీదీూ/దీూమీూ అభ్యర్థులకు నెలకు రూ.40,000 ఫిక్స్‌డ్ – స్టాఫ్ నర్స్‌కు నెలకు రూ.29,900 ఫిక్స్‌డ్ అర్హులైన అభ్యర్థులు పూర్తిగా నింపిన దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను అక్టోబర్ 1, 2026 ఉదయం 10.30 గంటల నుంచి అక్టోబర్ 5, 2026 సాయంత్రం 5 గంటల వరకు (ప్రభుత్వ సెలవులు మినహా) నేరుగా సమర్పించాలి. దరఖాస్తులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం, రూమ్ నంబర్ జి-17, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (×ఱూజ), రాయగిరి, యాదాద్రి భువనగిరి జిల్లాలో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారం, పూర్తి వివరాలను ఋఋఋ.తీఙ.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన నోటిఫికేషన్ ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, యాదాద్రి భువనగిరి జిల్లా అనుమతితో ఈ ప్రకటన జారీ చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు.

## ప్రశ్నించే గొంతును అణిచి వేయడం తగదు

**మోత్కూరు, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ):**



మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ విషయంపై మంగళవారం పిఎసిఎస్ సర్వసభ సమావేశంలో తనను స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడనీయకుండా అడ్డుపడటం ఎమ్మెల్యేకు తగదని మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా స్వామాన్ని కాంగ్రెస్ నాయకులే అవహేళన చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, నాయకులు కొండ సోంమల్లు,విష్ణుమూర్తి,మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ:సెప్టెంబర్ 29 (వార్తా వేదిక సూర్య ):**



వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊదరి దశరథ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి నల్ల మల్లారెడ్డి రూ.10000/- పైళ్ల సుధాకర్ రెడ్డి రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృద్వి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి,మాజీ ఉపసర్పంచ్ ఎనుగుల ఐలయ్య, సీనియర్ నాయకులు పాలకూర్ల మల్లేశం, చిల్లర స్వామి, కోమటిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య ) :**



బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దాచారం సర్పంచ్ కర్నే జ్యోతి వీరేశం కోరారు. మంగళవారం మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ యాక్సెస్ టు జస్టిస్ జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో బాలల సంక్షేమ రక్షణ కమిటీ సమావేశాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య అంగన్వాడికి టీచర్ చింతల నర్మద,,వార్డు సభ్యులు మద్రి విశ్వేశ్వరి, అంతటి సబితా, సూరారం పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ , గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్బు రాజు గౌడ్‌ని పరామర్శించిన ఎంపీ. చామల కిరణ్ కుమార్ రెడ్డి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 29 వార్తా వేదిక సూర్య :**

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ తల్లి 2 రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకొని వారి స్వగృహం మల్కాపురం మంగళవారం విచ్చేసి పబ్బు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా గౌడ్, ఆంధోల్ మైసమ్మ దేవాలయం చైర్మన్ కంచర్ల అశ్విని రెడ్డి,కౌన్సిలర్ బద్రి గాలయ్య,మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, వార్డు సభ్యులు పక్కిరు వంశీధర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి,దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రచ్చబండ నిర్మాణానికి 1 లక్ష 10వేలు ఆర్థిక సహాయం అందజేసిన మల్లారెడ్డి

**వలిగొండ, సెప్టెంబర్ 29( వార్తా వేదిక సూర్య ):**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో రచ్చబండ నిర్మాణానికి నల్ల మల్లారెడ్డి ఒక లక్ష పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రచ్చబండ అనేది తెలంగాణ పల్లెల్లో కనిపించే ఒక సాంప్రదాయక వేదిక. ఇది ప్రాచీన కాలం నుండి గ్రామీణ జీవనంలో ప్రధాన భాగంగా ఉంటూ వస్తున్నాయి. ఇది కేవలం విశ్రాంతి స్థలం మాత్రమే కాకుండా బహుళ ప్రయోజన కారిగా ఉపయోగపడుతుంది. గ్రామస్తులు ఉదయం సాయంత్రం వేళల్లో కలుసుకొని కష్టసుఖాలు వ్యవసాయ పనులు పంటలు వివరాలు మాట్లాడే కేంద్రం. పండుగ సమయాలు సాంస్కృతిక వేదిక అని అన్నారు. రాజకీయాలను చర్చించడానికి రచ్చబండ ఒక సమాచార కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృద్వి, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యాలన్నింటినీ జనాభా లెక్కల్లో నమోదు చేయాలి

**- బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి**

**: ఎన్‌పీఆర్‌డీ డిమాండ్**



**భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** రానున్న జనాభా లెక్కల్లో 21 రకాల వైకల్యాలను గుర్తించి నమోదు చేయడంతో పాటు జిల్లాలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) జిల్లా అధ్యక్షుడు సుర్వంగ ప్రకాష్, కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనాభా లెక్కల్లో 21 రకాల వైకల్యాలకు బదులుగా కేవలం 9 రకాల వైకల్యాలను మాత్రమే నమోదు చేయడం వల్ల అనేక మంది వికలాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఆవిర్భవించి తొమ్మిదేళ్లు గడుస్తున్నప్పటికీ వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడం ఆందోళనకరమన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి ప్రత్యేక నియామక ప్రక్రియ ద్వారా వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, కోశాధికారి కొత్త లలిత, జిల్లా నాయకులు మధిర పద్మ, శ్యాంసుందర్, వెంకటేష్, గోపి, నాగు, నరసింహ, రేణుక, హరిబాబు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో సేవలందిస్తున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

**- ఆంగ్ల భాష ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

**- అడ్డగూడూరు ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 29 (వార్తా వేదిక సూర్య):** విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -అడ్డగూడూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పత్తి వెంకటాద్రి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అడ్డగూడూరు, మోత్కూరు, ఆత్మకూరు, గుండాల మండలాల ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి ఇంగ్లీష్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆంగ్ల భాషలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన ఇండ్ల రాంప్రసాద్ ను (జెడ్పీ. హెచ్.ఎస్ మోత్కూరు), ఆత్మకూరు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన ధీరావత్ అచ్చు నాయక్ ను (జెడ్పీ. హెచ్.ఎస్ పల్లెపహాడ్) మరియు. (జెడ్పీ హెచ్ ఎస్ మోత్కూరు) ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు మేకల శివకుమార్ రాసిన పద్యం 8వ తరగతి ఇంగ్లీష్ వర్క్ బుక్ లో ప్రచురితమైన సందర్భంగా ఆయన వారిని శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. విద్యా రంగంలో మరెన్నో అవార్డులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు రాంప్రసాద్, లింగస్వామి, జోసెఫ్, స్వప్న మరియు అడ్డగూడూరు, ఆత్మకూరు, గుండాల, మోత్కూరు మండలాల ఆంగ్ల భాష ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన హమాలీ కూలీ రేట్లపై జీఓ విడుదల చేయాలి

**- లేకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం..**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 29,వార్త వేదిక సూర్య :**



సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న హమాలీల కూలీ రేట్లను రూ.33కు పెంచుతూ కమిషనర్ స్థాయిలో జరిగిన చర్చల ఒప్పందాన్ని వెంటనే అమలు చేసి ప్రభుత్వం జీఓ విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. పెంచిన కూలీ రేట్లపై జీఓ విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తే నిరవధిక సమ్మెకు దిగక తప్పదని హెచ్చరించారు. మంగళవారం భువనగిరి పట్టణంలో సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ.. సివిల్ సప్లై గోదాముల్లో హమాలీలు ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ రేషన్ వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు కీలకంగా సేవలందిస్తున్నారని తెలిపారు. అయితే వారి సమస్యలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. హమాలీల ప్రస్తుత కూలీ రేట్లను రూ.33కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల పేరుతో విడివిడిగా కాకుండా ప్రతి నెలా ఒకటో తేదీన ఒకేసారి కూలీ బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సామల శోభన్‌బాబు, నాయకులు గొరిగే శంకరయ్య, పిన్నం జగన్, పురుగుల రవి, బోదుల యాదయ్య, ముదిగొండ బసవయ్య, శ్రీనివాస్, గణేష్, జహంగీర్, స్వామి, మైసయ్య, జీడయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ



**తుర్కపల్లి ,29, (వార్త వేదిక సూర్య) :** ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పదని జెడ్పి సీఈవో శోభారాణి మండల్ స్పెషల్ ఆఫీసర్ జానయ్య అన్నారు, మంగళవారం తుర్కపల్లి మండల్ ఎంపిడిఓ కార్యాలయం గత 37 సంవత్సరాలుగా పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న గొంపరాజు శ్రవణ్ కుమార్ పదవ విరమణ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల్ పూూ వెంకటేశ్వర్లు మరియుూూూజూ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, సర్పంచులకు ఫోరం మండల అధ్యక్షుడు చాట భాస్కర్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్ర గౌడ్, వివిధ గ్రామ సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మండల్ పరిషత్ కార్యాలయం, ఉద్యోగులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల కారోబార్లు పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ప్రత్యేక నియామక డ్రైవ్

**భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**

దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో లభించాల్సిన రిజర్వేషన్ అవకాశాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక నియామక డ్రైవ్ చేపట్టినట్లు జిల్లా సంక్షేమ అధికారి సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రోస్టర్ రిజిస్టర్లను జిల్లా స్థాయి కమిటీ ఆధ్వ ర్యంలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ ఖాళీలు, రిజర్వేషన్ వివరాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దివ్యాంగులకు కేటాయించిన ఖాళీలను గుర్తించి, ప్రత్యేక నియామక డ్రైవ్ ద్వారా భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగుల ఉద్యోగ రిజర్వేషన్ అమలులో ఎలాంటి లోపాలు లేకుండా రోస్టర్ రిజిస్టర్లను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, గుర్తించిన బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులు సి.హెచ్. శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా ఉపాధి అధికారి పద్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ), దివ్యాంగుల ప్రతినిధులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 132 || బుధవారం సెప్టెంబర్, 30, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

- 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రణాళిక..

325 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్..

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

భువనగిరి, సెప్టెంబర్ 29, వార్త వేదిక సూర్య



2026--27 ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై సివిల్ సప్లై, వ్యవసాయ, రెవెన్యూ తదితర శాఖల అధికా రులతో నిర్వహించిన సన్నాహక శిక్షణ సమావే శంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. ఐకేపీ, సమభావన సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తదితర సంస్థల ఆధ్వర్యంలో జిల్లాలో సుమారు 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కూడా కొనుగోలు కేంద్రాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ఏడు రకాల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, డ్రై మిషన్లు, మాయిశ్చర్ మీటర్లు, ఆటోమేటిక్ జాలి మిషన్లు తదితర పరికరాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని వెంకారెడ్డి సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలు, హమాలీలను కూడా ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు సహా కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని, కేంద్రాలను పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వివరాలను వ్యవసాయ శాఖ నుంచి సేకరించి, కేంద్రాలకు వచ్చిన ధాన్యం పూర్తి వివరాలను డేటా ఎంట్రీలో నమోదు చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను ప్రతిరోజూ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## అక్టోబర్ 15లోపు యాప్ ప్రక్రియ పూర్తి

యాప్‌లో 16 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసిన తర్వాతే ఎ్రావీ-ూ ట్యాబ్‌లకు అనుమతి లభిస్తుందని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియను అక్టోబర్ 15, 2026లోపు పూర్తి చేయాలని సూచించారు. రైతులు కూడా ధాన్యం కొనుగోలు సమయంలో ఉపయోగించేందుకు తగినన్ని టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నగదు రైతుల బ్యాంకు ఖాతాల్లో త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు.

## మద్దతు ధరలు ఇలా..

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,441 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు.

సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హరికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, డీసీఓ మురళి, లీగల్ మెట్రాలజీ అధికారులు, అదనపు డీఆర్‌డీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అభివృద్ధి పథంలో నడిపించడానికి నూతన పాలకవర్గం కృషి

- చౌటుప్పల్ పిఎసిఎస్ చైర్మన్ ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్

- పిఎసిఎస్ అభివృద్ధి కోసం మండల పరిధిలోని రైతులందరూ సహకరించాలి

- మొదటి సర్వసభ్య సమావేశంలో రైతులను కోరిన చైర్మన్

చౌటుప్పల్ 29, (వార్త వేదిక సూర్య) :

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్ అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ యొక్క సమ్మావేశంలో సంఘ కార్యదర్శి వై రమేష్ అంచనా ఆదాయాలు, జమా ఖర్చులను చదివి వినిపించగా సర్వసభ్య సమావేశము ఆమోదించింది. దీనితోపాటు 1)యూరియ, కాంప్లెక్స్ ఎరువలను యాప్ ల ద్వారా కాకుండా డైరెక్టుగా అమ్మాలని,2) లారీ ట్రాన్స్ పోర్టు గతంలో లాగా కేంద్ర ప్రభుత్వమే భరించాలనీ,3) పిలాయిపల్లి కాలువ ద్వారా అన్ని గ్రామాల చెరువులను సాగు నీటి తో నింపాలని,4) ఎలినినో ప్రభావం వల్ల చౌటుప్పల మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున చేటుప్పల మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించాలనీ,5) ముందస్తుగానే వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటిని శుభ్రపరచాలని ఈ ఐదు తీర్మానాలను సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ.. సంఘం కు నూతన పాలకవర్గం ఏర్పడి పది రోజులు అవుతుందని, ప్రస్తుతం పాలకవర్గ సభ్యులందరం ఎలాంటి ఆర్భాటాలకు ప్రచారాలకు తావివ్వకుండా రైతులను సొసైటీని అభివృద్ధి పదంలో నడిపించడానికి పాలకవర్గ సభ్యులందరం కృషి చేస్తామని తెలియజేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధి కోసం మండల పరిధిలోని రైతులందరూ సహకరించాలని కోరారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మండలంలోని ఉన్న చెరువులను కాలువల ద్వారా నింపడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ యొక్క సమావేశంలో సంఘ వైస్ చైర్మన్ పర్నే శివారెడ్డి, డైరెక్టర్లు బొబ్బిల్ల రాజేందర్, నల్ల నరేందర్ రెడ్డి, జక్కిడి వెంకట్ రెడ్డి, రావుల స్వామి, ఎర్ర పెంటయ్య, పానుగోతు లచ్చిరాం, మల్కాపురం సుగుణమ్మ, మేకల దేవేందర్ రెడ్డి, బత్తుల శ్రీవారి, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ సురేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్లు చీర్క సంజీవరెడ్డి, చెన్న గోని అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటీసీ బూరుగు కృష్ణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు చిమ్ముల వెంకటరెడ్డి, ఢిల్లీ చంద్రకళ, కరెంటొతు శంకర్ నాయక్, శ్రీ ఆందోల్ మైసమ్మ చైర్మన్ అశ్విన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పీఎస్ మోటకొండూరు మండల అధ్యక్షుడిగా బొట్ల పరమేష్



మోటకొండూరు, సెప్టెంబర్ 29 (వార్త వేధిక సూర్య):-ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల ఎంఆర్‌పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ, రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాశగల్ల రమేష్ మాదిగ, జిల్లా కార్యదర్శి వంగపల్లి చిరంజీవి మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక: మండల ఎంఆర్‌పీఎస్ నూతన అధ్యక్షుడిగా బొట్ల పరమేష్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆడపు భిక్షయ్య, అధికార ప్రతినిధిగా ముద్రపాక వేణు, ఉపాధ్యక్షులుగా కుందారపు కొమురయ్య, చిట్టిగల మహేందర్, కార్యదర్శిగా బైరపాక యాదయ్య, సహాయ కార్యదర్శులుగా నల్ల తిరుమలేష్, బొట్ల పరమేష్, ప్రచార కార్యదర్శులుగా జనగాం బాలరాజు, కొల్లూరు బాబు, బొట్ల సురేష్, కార్యవర్గ సభ్యుడిగా క్యాశగల్ల వంశీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సభ్యులు గంధమల్ల చంద్రయ్య, జిల్లా కార్యదర్శి పల్లె మైసయ్య, నాయకులు బొట్ల ఐలయ్య, బొడ్డు నాగులు, కచ్చిగల్ల భాషా, కొల్లూరు ప్రశాంత్, అశోక్, బర్ల పరశురాములు, ఎర్ర జాషువా, పల్లె గణేష్, బొట్ల పోచయ్య, బొట్ల మంగయ్య, బొట్ల నర్సింలు, మల్లయ్య, జనగాం సత్తి, కొల్లూరి ఐలయ్య, బొట్ల విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట స్టేజి వద్ద బస్సులు ఆపాలని తొర్రూరు డిపో మేనేజర్ కు వినతి

మోత్కూరు, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య): ఆత్మకూరు (ఎం) మండలంలోని రహీంఖాన్ పేట స్టేజి వద్ద తొర్రూరు ఆర్టీసీ డిపో చెందిన అన్ని రకాల బస్సులను ఆపాలని కోరుతూ సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రహీంఖాన్ పేట స్టేజి వద్ద తొర్రూరు డిపోకు సంబంధించిన బస్సులు ఆపకపోవడం వల్ల చుట్టుపక్కల ఉన్న 9 గ్రామాల ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా వెంటనే బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా డి. ఎం .సానుకూలంగా స్పందించినట్లు దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, పాశికంటి లక్ష్మి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాటూరులో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం

- అండర్-14 బాలబాలికల ఎంపికలు..

ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



మోటకొండూరు, సెప్టెంబర్ 29(వార్త వేధిక సూర్య):- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14 బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు, ఎంపిక పోటీలకు మాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం సర్వం సిద్ధమైంది. తుమ్మల ప్రసూనరెడ్డి మెమోరియల్ ఛాంపియన్‌షిప్ పేరిట శ్రీ తుమ్మల కీర్తివర్ధన్ రెడ్డి సౌజన్యంతో ఈ క్రీడాపోటీలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆకర్షణీయంగా కబడ్డీ కోర్టుల ముస్తాబుతో పాటు క్రీడాకారుల విశ్రాంతి ప్రదేశాలు, తాగునీరు, వైద్యం, భద్రత, వసతి తదితర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేసి, తదుపరి స్థాయి పోటీలకు పంపించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు యాదాద్రి భువనగిరి ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దశరథ్ రెడ్డి, క్రీడల కన్వీనర్ వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి, మోటకొండూరు మండల ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాతి మల్లేష్, స్థానిక వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. యువ క్రీడాకారుల ప్రతిభకు వేదికగా మాటూరు క్రీడా మైదానం ముస్తాబై క్రీడాకారులకు స్వాగతం పలుకుతోంది.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బొమ్మలరామారం సెప్టెంబర్ 29 వార్త వేదిక సూర్య



మన ఆరాధ్య దైవాలైన శ్రీరాముడిని, పరమశివుడిని వేరు చేస్తూ, హిందూ సమాజాన్ని విభజించేలా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై, వ్యతిరేకంగా సోమవారం బొమ్మల రామారం మండల కేంద్రంలో బిజెపి బీజేవైఎం వివిధ మోర్చాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను మంగళవారం దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షులు జూపల్లి సాయికుమార్, మండల జనరల్ సెక్రటరీలు తాళ్ల బాలరాజు గాంధీ నాయక్,జిల్లా కార్యవర్గ సభ్యులు జగర్ల ఆనంద్ గౌడ్, ఓబీసీ మోర్చా బైరగోని మహేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు ముక్కెర్ల గణేష్, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్ నాయక్, బీజేవైఎం మండల నాయకులు మాడోత్ నరేష్ నాయక్, జిల్లా ఎస్టి మోర్చా నాయకులు మెగావత్ రాజ్ కుమార్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైన మోత్కూరు విద్యార్థులు



మోత్కూరు, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య): ఇటీవల మోత్కూరులో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూడో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మోత్కూరు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు గోల్డ్ ,సిల్వర్ బ్రాంజి మెడల్స్ సాధించారని మండల జూడో కోచ్ అన్నెపు వెంకట్ మంగళవారం విలేకరులకు తెలిపారు .14 సంవత్సరాలు లోపు బాల బాలికలలో 23 కేజీలో ఏ.సాన్విక గోల్డ్ మెడల్ ,32 కేజీలో ఎస్ నిత్య గోల్డ్ మెడల్ ,44 కేజీలో, సిహెచ్ వీణ గోల్డ్ మెడల్ ,25 కేజీ లో ఎస్ .రోషన్ గోల్డ్ మెడల్ 35 కేజీలో గోల్డ్ మెడల్ సాధించారు .అలాగే 17 సంవత్సరాలు లోపు బాల బాలికలలో 36 కేజీలో ఏం విమల శ్రీ గోల్డ్ మెడల్, ఎన్. సాక్షి 52 కేజీ లో గోల్డ్ మెడల్, 63 కేజీలో ,డి సహస్ర గోల్డ్ మెడల్ ,ఓపెన్ కేటగిరీలో వి. హాసిని గోల్డ్ మెడల్ సాధించారని చెప్పారు. 25 కేజీలో

టీ సాయి నందన్ సిల్వర్ మెడల్,డి చరణ్ బ్రాంజి మెడల్, 30 కేజీలు కే. శివకృష్ణ సిల్వర్ మెడల్ 40 కేజీలో, కే శివకృష్ణ సిల్వర్ మెడల్ , 30 కేజీలు ఏ అంజిత్ బ్రాంజి మెడల్ సాధించారని తెలిపారు. 50 కేజీలో రిషి కుమార్ సిల్వర్ మెడల్ ,,23 కేజీలో ,ఏ సిరివెన్నెల బ్రాంజిమెడల్ 40కేజీలో ఎ. ప్రేమ్ కుమార్ బ్రాంజ్ మెడల్, ఓపెన్ కేటగిరీలో సాయి ప్రణతి సిల్వర్ మెడల్, 32 కేజీలో సిహెచ్ శ్రీహిత సిల్వర్ మెడల్, 44 కేజీలో కే. నిధి చందన బ్రాంజి మెడల్ సాధించారన్నారు. అదేవిధంగా ఓపెన్ కేటగిరిలో బి రేణు శ్రీ బ్రాంజి మెడల్ 35 కేజీలో బి. శ్రీమాన్ బ్రాంజ్ మెడల్ సాధించారని పేర్కొన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు త్వరలో హన్మకొండ జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వెంకట్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను జూడో ఫౌండర్ పి. బాలరాజు ,స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రెటరీ కే. దశరథ్ రెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు ఈ సమావేశంలో స్థానిక కరాటే మాస్టర్స్ కనుక రాజు బి. కార్తిక్ ,పి మచ్చేందర్,యు.మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందేలా కృషి

మోత్కూరు, సెప్టెంబర్ 29 ( వార్తా వేదిక సూర్య ); అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని 4వ, వార్డు కౌన్సిలర్ కొండ శోభ సోంమల్లు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ వెంకటేష్, రేషన్ డీలర్ సునీత, గ్రామస్తులు ఎర్రవెల్లి యాదమ్మ, లెంకల వేణు దండబోయిన వెంకన్న, రామకృష్ణ, సువర్ణ శంకర్ తదితరు పాల్గొన్నారు. దత్తప్పగూడెంలో... మండలంలోని దత్తప్ప గూడెంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను ఆ గ్రామ సర్పంచ్ గుండు యాదగిరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇటికాలఎల్లమ్మ, జిపిఓ మావిండికాయల ఎల్లయ్య, డీలర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు సన్మానం

మోత్కూరు, సెప్టెంబర్ 29 ( వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా బిజెపి నిర్వహిస్తున్న అంగన్ మిలాన్ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణ బిజెపి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో టీచర్ నిర్మలకు, రిటైర్డ్ టీచర్ శశికళలకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు చాడ మంజుల జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య,జిల్లా నాయకులు కొనతం నాగార్జున్ రెడ్డి,గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి,ఎన్నారై సెల్ కన్వీనర్ బయ్యని చంద్రశేఖర్,మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య,స్థానిక నాయకులు కొత్తపల్లి ఉషారాణి అన్నెపు సత్యనారాయణ, తీగల శ్రీధర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు సత్కారం



మోటకొండూరు, సెప్టెంబర్ 29 (వార్త వేధిక సూర్య):-

ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాసేవలో మైలురాళ్లను పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా మోటకొండూరు మండలంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ ఆరోగ్య పరిరక్షణతో పాటు చిన్నారుల ఎదుగుదలకు అంకితభావంతో సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలను నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిరంతరం ప్రజలకు వారు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్కాకుల మాధురి, కార్యదర్శి తోటకూరి మహాలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, వార్డు సభ్యుడు ఆలేటి నాగరాజు, సీనియర్ నాయకులు భల్ల నరసింహులు, శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి, బూత్ అధ్యక్షులు జువిలికపల్లి శ్రీను, పల్లె నరేష్ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**